షణ్ముఖ

SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

P L. NO. IR/RNP/SV/26/2026

1st Year Happy Work Anniversary.

Good for Health

Best for Readers

THE POWER OF PEN

సంపుటి : 03 సంచిక : 175

గురువారం 02 జూలై 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.


## బీచ్‌లను కూడా మద్యం కేంద్రాలుగా మారుస్తారా?: జగన్

బీచ్ షాక్స్ పేరుతో కొత్త మద్యం సంస్కృతికి తెరలేపుతున్నారన్న జగన్

సామాన్య కుటుంబాలు బీచ్‌లకు ఎలా వెళ్తాయని ఆవేదన

రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు తీసుకురావడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 01)

"కుటుంబాలు, చిన్నారులతో కలిసి ప్రశాంతంగా గడిపే బీచ్‌లను కూడా చంద్రబాబు ప్రభుత్వం వదలడం లేదు. బీచ్ షాక్స్ పేరుతో కొత్త మద్యం సంస్కృతికి తెరలేపుతోంది" అంటూ వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాడేపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, కూటమి ప్రభుత్వ నిర్ణయాలు రాష్ట్ర సామాజిక వాతావరణాన్ని పూర్తిగా చెడగొట్టేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం విక్రయాలను ప్రోత్సహిస్తే, రేపు సామాన్య కుటుంబాలు బీచ్‌లకు ఎలా వెళ్తాయని కూటమి సర్కార్‌ను నిలదీశారు.ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలను ఎవరైనా ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం, వేధింపులకు గురిచేయడం, చివరకు లాకప్ డెత్‌లకు పాల్పడటం వంటి దారుణాలు రాష్ట్రంలో జరుగుతున్నాయని జగన్ ఆరోపించారు. చంద్రబాబుకు అసలు మానవత్వం ఉందా? అని ధ్వజమెత్తారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు, విదేశీ పెట్టుబడులు తీసుకురావడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పెట్టుబడులను ఆకర్షించే చేతగాని ఈ ప్రభుత్వం... కేవలం అవినీతి, దోపిడీ రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తోందని దుయ్యబట్టారు. "రాష్ట్రానికి కొత్తగా విదేశీ పెట్టుబడులు రావడం లేదు కానీ, ఇక్కడ దోచుకున్న సొమ్ము మాత్రం విదేశాలకు వెళ్తోంది" అంటూ జగన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## గూడూరులో దేశంలోనే అతిపెద్ద ఫర్నిచర్ పార్క్ రాబోతోంది

- 'పీ4' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చంద్రబాబు పిలుపు
- ఇంటికో పారిశ్రామికవేత్త తయారు కావాలన్నదే తమ సంకల్పమని వెల్లడి
- గూడురు ఫర్నిచర్ పార్క్ ద్వారా 10 వేల మందికి ఉపాధి లభిస్తుందన్న సీఎం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 01)

"ఒకప్పుడు పెట్టుబడిదారులు రాష్ట్రం వదిలి పారిపోయారు. కానీ ఇప్పుడు మనపై ఉన్న నమ్మకంతో ఏపీని వెతుక్కుంటూ వస్తున్నారు" అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నెల్లూరు జిల్లా పున్నపువారిపాలెంలో జరిగిన ప్రజావేదిక సభలో పాల్గొన్న ఆయన, కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి రోడ్‌మ్యాప్‌ను ప్రజల ముందుంచారు. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా సాగుతున్న 'పీ4' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...



## ఉద్యోగాలు అడిగేవారు కాదు.. ఇచ్చేవారుగా

# యువత ఎదగాలి





ఉద్యోగాలు అడిగేవారు కాదు.. ఇచ్చేవారుగా యువత ఎదగాలి: మంత్రి లోకేశ్

ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' స్ఫూర్తితో 'స్వర్ణాంధ్ర-2047' నిర్మాణమన్న మంత్రి

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం యువతకు గొప్ప ఆదర్శమని వెల్లడి

ఉద్యోగాలు వెతికే స్థాయి నుంచి ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగాలని యువతకు పిలుపు

ఏపీని ఇన్నోవేషన్, టెక్నాలజీ, మ్యానుఫ్యాక్చరింగ్ గమ్యస్థానంగా మార్చుతామని స్పష్టీకరణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 01)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతతో చేపట్టిన 'వికసిత్ భారత్ 2047' స్ఫూర్తితో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'స్వర్ణాంధ్ర-2047' లక్ష్యం దిశగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విద్య, ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలను సృష్టించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్తు కు సంసిద్ధమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని ఆయన స్పష్టం చేశారు. అనంతపురంలోని ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవం నేడు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము,

## వికసిత్ భారత్ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకం: రాష్ట్రపతి



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూలై 01)

ఏఐ, డేటా సైన్స్ వంటి సాంకేతికతలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరారు. ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ వర్సిటీ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేసి ప్రసంగించారు. "ఎన్నో కలలతో వర్సిటీలోకి విద్యార్థులు అడుగు పెడతారు. భవిష్యత్తు కోసం నూతనోత్సాహంతో విద్యార్థులు తయారవుతారు.

## సింధు జలాల వివాదం.. ఏకపక్ష చర్యలు వద్దంటూ భారత్‌కు పాక్ హెచ్చరిక



పాకిస్థాన్‌కు సింధు నది జీవనాధారం అన్న బిలావల్ భుట్టో

ఏకపక్షంగా ఒప్పందాన్ని రద్దు చేయలేరన్న పాక్ ఉప ప్రధాని

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూలై 01)

సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవద్దని పాకిస్థాన్ భారత్‌ను హెచ్చరించింది. ప్రాంతీయ శాంతి, స్థిరత్వానికి ఈ ఒప్పందం

## ప్రజా పథకాలపై ప్రత్యేక దృష్టి

మంత్రిత్వశాఖల కార్యదర్శులతో మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూలై 01)

వ్యాపారాన్ని, ప్రజల జీవనాన్ని సరళతరం చేయడానికి, స్వయం సమృద్ధిని ప్రోత్సహించడానికి చేపట్టాల్సిన సంస్కరణలను ప్రధాని నరేంద్రమోదీ సమీక్షించారు. ప్రజల జీవితాలపై స్పష్టమైన ప్రభావం కనిపించే పథకాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మంగళవారం సాయంత్రం ఆయన ఈ మూడు అంశాలపై కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖల కార్యదర్శులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రెండు నెలల వ్యవధిలో ఇలా ఉన్నతాధికారులతో ఆయన సమావేశం కావడం ఇది రెండోసారి. నియంత్రణల తొలగింపు, ఇతరత్రా తీసుకురావాల్సిన సంస్కరణలపై చర్చ ప్రధానంగా సాగింది. ప్రధాని దార్శనికతను కార్యరూపంలోకి తీసుకురాదగ్గ చర్యలుగా మార్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను కార్యదర్శులు వివరించారు.

## దోహా చర్చల వేళ అమెరికాకు ఇరాన్ గట్టి వార్నింగ్: శాంతికి సిద్ధం.. యుద్ధానికీ రెడీ!



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూలై 01)

ఖతార్ రాజధాని దోహా వేదికగా అమెరికాతో కీలకమైన చర్చలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అగ్రరాజ్యానికి ఇరాన్ గట్టి హెచ్చరికలు జారీ చేసింది. తాము దౌత్యపరమైన శాంతి చర్చలకు కట్టుబడి ఉన్నామని, ఒకవేళ ఈ చర్చలు విఫలమై, ఇచ్చిన మాట తప్పితే మాత్రం 'యుద్ధానికి కూడా సిద్ధమే'నని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్, చర్చల ప్రధాన ప్రతినిధి మహమ్మద్ బాగెర్ గాలిబాఫ్ స్పష్టం చేశారు. శుద్ధిచేసిన యురేనియంతో

## రెండేళ్లలో పంచాయతీలకు రూ.4,200 కోట్లు జమచేశాం

10 వేల మందికిపైగా ఉద్యోగులకు పారదర్శకంగా పదోన్నతులిచ్చాం

పంచాయతీల్లో అనేక సంస్కరణలతో మెరుగైన పాలన అందిస్తున్నాం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 01)

ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామస్వరాజ్యం సాకారం అవుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. 'గత ప్రభుత్వం పంచాయతీ నిధులు మళ్లించింది. కూటమి ప్రభుత్వంలో రెండేళ్లలో పంచాయతీలకు రూ.4,200 కోట్లు జమచేశాం. పంచాయతీ వ్యవస్థలో సంస్కరణలు తీసుకొచ్చి మెరుగైన పాలన అందిస్తున్నాం.





## పూటకో మాట.. ప్రజలను గందరగోళపరచడమే జగన్ పని

జగన్ మావిగన్ నినాదంపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ కౌంటర్

రాష్ట్రంపై కక్ష సాధింపు కోసమే జగన్ మావిగన్ పాట అందుకున్నారని విమర్శ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 01)

మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాజాగా అందుకున్న 'మావిగన్' నినాదంపై రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రం మీద, ప్రజల మీద ద్వేషం పెంచుకున్నందువల్లే జగన్ పూటకో మాట మాట్లాడుతున్నారని, ఆయన కొత్త నినాదం రాష్ట్రంపై కక్ష సాధింపులో

# పింఛన్లు పంపిణీ చేసిన కలెక్టర్ ఎం విజయ సునీత





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 1)

మార్కాపురం పట్టణంలోని నాయుడు వీధిలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పింఛన్లు అందజేసి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. పింఛన్ల పంపిణీలో లబ్ధిదారుల సంతృప్తి స్థాయి పెరిగేలా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. మొదటి రోజు 100% పింఛన్లు పంపిణీ చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా అక్కడ స్థానికులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు, మున్సిపల్ సిబ్బంది, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జులై 1 నుండి 31 వరకు డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలు




(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 1)

పొదిలి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శరత్ చంద్ర గారి ఆధ్వర్యంలో జులై 1న డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలు అనే కార్యక్రమంలో భాగంగా పొదిలి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మార్కాపురం జిల్లా మలేరియా అధికారి అయిన డాక్టర్ రాహుల్ గారు ర్యాలీలో పాల్గొని డెంగ్యూ వ్యాప్తి, డెంగ్యూ లక్షణాలు, డెంగ్యూ నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించారు. డెంగ్యూ వ్యాధి ఆడ ఏడిస్ ఈజిప్టై దోమ వలన వచ్చునని, దోమలు పెరగకుండా లార్వా దశలోనే అంతం చేసేటట్టుగా ఆశా కార్యకర్తలు ఎబెట్టు వేయాలని సూచించారు. దోమలు కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ముఖ్యంగా డెంగ్యూ రహిత గ్రామం లేదా పట్టణం కొరకు సమాజ భాగస్వామ్యంతో ఇంటి లోపల, ఇంటి బయట వారం పైబడిన "నీటి నిల్వలను తొలగిద్దాం డెంగ్యూను నిర్మూలిద్దాం" అనే నినాదంను ప్రజలలోకి తీసుకెళ్లాలని వైద్య సిబ్బందికి తెలిపారు. అలాగే వైద్య సిబ్బంది, ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశాలతో అందరితో ప్రతిజ్ఞ చేయించారు. జూలై 1 నుండి 31 వరకు డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలు జరుగుతాయని డెంగ్యూ నివారణకు మూడు సులుభమైన ఆచరణ మార్గాలు పాటించాలని కోరారు. పరిశీలించండి, శుభ్రం చేయండి, మూతలు పెట్టండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా డీఎంవో, డీఎల్ఏటీవో డాక్టర్ రాహుల్, యుపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శరత్‌చంద్ర, హెచ్ఈవో శ్రీకాంత్, హెచ్ఎ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

# ఉద్యోగాలు అడిగేవారు కాదు.. ఇచ్చేవారుగా యువత ఎదగాలి

రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

### రాష్ట్రపతి ముర్ము జీవితమే ఒక పాఠం

ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో వేదిక పంచుకోవడం గొప్ప భాగ్యమని లోకేశ్ అన్నారు. ఆమె జీవితం తరగతి గదుల్లో నేర్చుకోలేని ఒక గొప్ప పాఠమని అభివర్ణించారు. "ఒక చిన్న గిరిజన గ్రామంలో పుట్టి, ఎన్నో వ్యక్తిగత విషాదాలను ఎదుర్కొని, విశ్వాసం కోల్పోకుండా ముందుకు సాగారు. ఉపాధ్యాయురాలిగా, శాసనసభ్యురాలిగా, గవర్నర్‌గా పనిచేసి, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాష్ట్రపతిగా మన ముందున్నారు. ఆమె ప్రయాణం ప్రతి ఒక్కరికీ ఒక సత్యాన్ని బోధిస్తుంది. మన నేపథ్యం మన గమ్యాన్ని నిర్ధారించదు, మన ధైర్యమే మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది. ఆమె జీవితం లక్షలాది మంది భారతీయ యువతకు నిరంతరం స్ఫూర్తినిస్తుంది" అని లోకేశ్ వివరించారు.

### చారిత్రాత్మకం.. తొలి బ్యాచ్

ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ మొదటి స్నాతకోత్సవంలో పాల్గొనడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని మంత్రి తెలిపారు. "ప్రతి స్నాతకోత్సవం ప్రత్యేకమైనదే అయినా, మొదటిది ఎప్పటికీ చారిత్రాత్మకం. చరిత్ర ఒక్కసారే లిఖించబడుతుంది. రాబోయే ఏళ్లలో వేలమంది ఇక్కడి నుంచి పట్టాలు అందుకుంటారు. కానీ, మొదటి బ్యాచ్ ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఆ వారసత్వం మీకే చెందుతుంది" అంటూ పట్టభద్రులకు, స్వర్ణ పతక విజేతలకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

### ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగండి

మారుతున్న ప్రపంచంలో యువత ఉద్యోగాల కోసం ఎదురుచూసే వారిగా కాకుండా, అవకాశాలను సృష్టించే వారిగా మారాలని లోకేశ్ పిలుపునిచ్చారు. "కేవలం ఉద్యోగార్థులుగా ఉండకండి, ఉద్యోగ సృష్టికర్తలుగా మారండి. సంస్థలను, ఆవిష్కరణలను, పరిష్కారాలను నిర్మించండి. ఎప్పుడూ సౌకర్యవంతమైన మార్గాన్ని ఎంచుకునే వారికి విజయం దక్కదు. కఠినమైన, తక్కువ మంది ప్రయాణించే మార్గాన్నే ఎంచుకోండి. అవే అద్భుతమైన విజయాలకు దారితీస్తాయి. వైఫల్యాలను తట్టుకుని నిలబడే ధైర్యం, మళ్లీ పుంజుకునే సంకల్పం కలిగి ఉండాలి" అని ఆయన సూచించారు. స్నాతకోత్సవంతో విద్య ముగిసిపోదని, ఇది జీవితకాల అభ్యసనకు నాంది మాత్రమేనని గుర్తుచేశారు.

### టెక్నాలజీ హబ్‌గా ఏపీ

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నోవేషన్, మ్యానుఫ్యాక్చరింగ్, టెక్నాలజీ రంగాలకు గమ్యస్థానంగా తీర్చిదిద్దుతున్నామని లోకేశ్ తెలిపారు. సాంకేతికత, తయారీ, పరిశోధన, వైద్యం, వ్యవసాయం వంటి రంగాల్లో యువతకు అపారమైన అవకాశాలు రానున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. "ఈ ప్రాంగణం నుంచి వెళ్తున్న మీరు మీ విజ్ఞానాన్ని ఆత్మవిశ్వాసంతో, విలువలను వినయంతో, కలలను ధైర్యంతో ముందుకు తీసుకువెళ్లండి. మీ కుటుంబం, మీ విశ్వవిద్యాలయం, ఈ దేశం గర్వపడేలా గొప్ప వారసత్వాన్ని సృష్టించండి" అని లోకేశ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ శంకర్ ఆచార్య, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్ఏ కోరి తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకం: రాష్ట్రపతి

వర్సిటీలో కష్టపడినట్లే భవిష్యత్తులోనూ ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి. సమాజంలో మీవంతు పాత్ర పోషించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. వికసిత్ భారత్ నిర్మాణంలో విద్యార్థుల ప్రాత ముఖ్యమైంది. వికసిత్ భారత్ 2047 లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం" అని పేర్కొన్నారు.

### భవిష్యత్తు కలల సాకారానికి ఇదో వేదిక: లోకేశ్

ఈ కార్యక్రమంలో ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు. వేల మంది విద్యార్థులున్నా.. తొలి బ్యాచ్‌కు ఒక గుర్తింపు ఉంటుందన్నారు. పతకాలు సాధించిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలిపారు. భవిష్యత్తు కలల సాకారానికి ఇదో వేదిక అని పేర్కొన్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జీవితం ప్రతి విద్యార్థికి స్ఫూర్తి దాయకమన్నారు.

# సింధు జలాల వివాదం.. ఏకపక్ష చర్యలు వద్దంటూ భారత్‌కు పాక్ హెచ్చరిక

అత్యంత కీలకమని, దీనిని ఉల్లంఘిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది. ఇస్లామాబాద్‌లో నిర్వహించిన ఒక సదస్సులో పాక్ ఉప ప్రధాని ఇషాక్ దార్, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) అధ్యక్షుడు బిలావల్ భుట్టో జర్దారీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. సింధు జలాల ఒప్పందం సక్రమంగా అమలు కాకపోతే, అంతర్జాతీయ వ్యవస్థల మనుగడే ప్రశ్నార్థకమవుతుందని వారు అభిప్రాయపడ్డారు."సింధు జలాల ఒప్పందాన్ని ఏకపక్షంగా రద్దు చేయడం సాధ్యం కాదు. నీటిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సరికాదు" అని ఇషాక్ దార్ పేర్కొన్నారు. సింధు నది పాకిస్థాన్‌కు జీవనాధారమని అభివర్ణించిన బిలావల్ భుట్టో, తమ నీటి హక్కులకు భంగం కలిగిస్తే జాతీయ స్థాయిలో తీవ్ర నిరసనలు ఎదురవుతాయని హెచ్చరించారు. నదీ జలాలను ఆయుధాలుగా మలచుకోకుండా కట్టడి చేసేందుకు సరికొత్త అంతర్జాతీయ ఒప్పందం అవసరమని ఆయన ప్రతిపాదించారు. 2025 ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ ఈ ఒప్పందాన్ని నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ దాడి వెనుక పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల హస్తం ఉందని భారత్ ఆరోపించగా, పాక్ ఆ వ్యాఖ్యలను ఖండించింది. అయితే, సీమాంతర ఉగ్రవాదాన్ని పూర్తిగా అరికట్టే వరకు ఈ ఒప్పందం పునరుద్ధరణ సాధ్యం కాదని భారత్ తన పట్టును స్పష్టం చేస్తోంది. 1960లో ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ ఒప్పందం, ఇరు దేశాల మధ్య పలు యుద్ధాలు సంభవించినప్పటికీ నిరంతరాయంగా కొనసాగుతోంది. ఈ ఒప్పందం నిబంధనల ప్రకారం రావి, సట్లెజ్, బియాస్ నదులపై భారత్‌కు.. సింధు, జీలం, చీనాబ్ నదులపై పాకిస్థాన్‌కు సర్వ హక్కులు కల్పించారు.

# ప్రజా పథకాలపై ప్రత్యేక దృష్టి

ఆయా రంగాలకు ఎదురవుతున్న సవాళ్లు, సేవల అందజేతకు తమ వ్యూహాలను ప్రధానికి తెలిపారు. శాఖలవారీగా ఎవరికివారు గిరి గీసుకుని కూర్చోవడం కాకుండా ప్రభుత్వం యావత్తు ఒకటే అనే రీతిలో పనిచేయాల్సిన అవసరం ఉందని మోదీ చెప్పారు. శాఖల మధ్య సమన్వయానికి, ఒకరి నిర్ణయాలను ఒకరు తెలుసుకునేందుకు 'పీఎం గతిశక్తి'ని వినియోగించుకోవాలని తెలిపారు.

### హర్మూజ్‌లో స్వేచ్ఛా రవాణా ఎంతో ముఖ్యం

హర్మూజ్ జల సంధిలో స్వేచ్ఛా రవాణా భారత్‌తోపాటు ప్రపంచానికి ఎంతో ముఖ్యమని ప్రధాని మోదీ పున రుద్ఘాటించారు. అన్ని సమస్యలనూ చర్చలు, దౌత్యం ద్వారా పరిష్కరించుకోవాలన్న భారత్ వైఖరిని మరోసారి నొక్కి చెప్పారు. మంగళవారం ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్‌తో ఆయన ఫోన్‌లో సంభాషించారు.

# రెండేళ్లలో పంచాయతీలకు రూ.4,200 కోట్లు జమచేశాం

పదివేల మందికిపైగా ఉద్యోగులకు పారదర్శకంగా పదోన్నతులు కల్పించాం' అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. ఓఎస్డీగా ఉప ముఖ్యమంత్రి వద్ద పనిచేసిన ప్రభుత్వ అదనపు కార్యదర్శి కఠారి వెంకటకృష్ణ పదవీవిరమణ సభను విజయవాడలో రాష్ట్ర పంచాయతీరాజ్ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. సభకు ఉప ముఖ్యమంత్రి హాజరై ప్రసంగించారు. 'మా నాన్న ఉద్యోగవిరమణ సభ తర్వాత పాల్గొంటున్నది ఇదే మొదటిసారి. పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగా బాధ్యత తీసుకున్నాక వ్యవస్థపై నాకు అవగాహన కల్పించేందుకు వెంకటకృష్ణ ఒక ఉపాధ్యాయుడిగా 3 నెలలపాటు పాఠాలు చెప్పారు' అని వ్యాఖ్యానించారు. బదిలీలు, పదోన్నతులకు గత ప్రభుత్వంలో రేటు కార్డు: 'ఉద్యోగి జీవితంలో పదోన్నతి చాలా ముఖ్యమైంది. పంచాయతీరాజ్ శాఖలో పదివేల మందికి పదోన్నతులు ఇచ్చామంటే.. ఇందుకోసం ఎంతో దీక్షగా పనిచేశాం. పదోన్నతుల కారణంగా పంచాయతీ కార్యదర్శుల నుంచి అధికారుల వరకు ఎంతో ఉత్సాహంగా పనిచేసి గత ఏడాది ఆస్తిపన్ను రూ.వెయ్యి కోట్లు వసూలుచేశారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులు బదిలీలు, పదోన్నతులకు రేటుకార్డు అమలుచేశారు. నిబద్ధత గల వెంకటకృష్ణ పదవీవిరమణ చేస్తున్నారంటే నా భుజాలు తీసేసినట్లు ఉంది. ఇప్పటివరకు నేను ఎవరి కోసమూ సీఎంతో మాట్లాడలేదు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా వెంకటకృష్ణ పదవీకాలాన్ని మూడేళ్లు పొడిగించాం' అని ఉప ముఖ్యమంత్రి వివరించారు. స్వేచ్ఛగా పనిచేస్తే చక్కని ఫలితాలు: 'అధికారులు స్వేచ్ఛగా పనిచేసే వాతావరణం కల్పిస్తే చక్కని ఫలితాలు సాధించొచ్చు. పార్వతీపురం మన్యం జిల్లా పెదపెంకిలో రెండు దశాబ్దాల నాటి ఫైలేరియా సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం లభించనుంది. ఇందుకు అధికారులే కారణం' అని ఉప ముఖ్యమంత్రి అన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేఎస్ వరప్రసాద్, కేఎన్‌వీ ప్రసాద్, గౌరవాధ్యక్షుడు డి.వెంకటరావు, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శిక్షణ సంస్థ కమిషనర్ ముత్యాలరాజు, అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# పూటకో మాట.. ప్రజలను గందరగోళపరచడమే జగన్ పని

భాగమేనని ఆరోపించారు. రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా అడ్డుకోవాలనే క్రిమినల్ అజెండాతో జగన్ పనిచేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ.. "గతంలో మూడు రాజధానులనే పిచ్చి సిద్ధాంతాన్ని ప్రజలపై రుద్దాలని చూశారు. దాని ఫలితంగానే వైసీపీ 11 సీట్లకు పరిమితమైంది. ఇప్పుడు ఈ మావిగన్ సిద్ధాంతంతో ఆ పార్టీ సింగిల్ డిజిట్‌కు పడిపోవడం ఖాయం" అని జోస్యం చెప్పారు. రాష్ట్రం అంటే సవాళ్లు విసరడం కాదని, అభివృద్ధి చేయడం అని జగన్ తెలుసుకోవాలని హితవు పలికారు. ఇటీవల మీడియా మూడు రాజధానుల విషయంపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక జగన్ అక్కడి నుంచి పారిపోయారని ఆయన ఎద్దేవా చేశారు. రాజధాని విషయంలో జగన్ గతంలో చేసిన వ్యాఖ్యలను గొట్టిపాటి గుర్తుచేస్తూ సూటి ప్రశ్నలు సంధించారు. "నాడు అసెంబ్లీ వేదికగా రాజధాని 30 వేల ఎకరాలకు తగ్గకుండా చూడాలని చెప్పింది మీరు కాదా? అమరావతిలో ఇల్లు కట్టుకుని ఇక్కడే ఉంటానని హామీ ఇచ్చింది నిజం కాదా? తీరా ముఖ్యమంత్రి అయ్యాక ఆ మాటలన్నీ మరిచి మూడు రాజధానుల పాట అందుకున్నది మీరు కాదా?" అని నిలదీశారు. విశ్వనగరంగా ఉన్న హైదరాబాద్ లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తోందని, అమరావతి కూడా అదే స్థాయిలో అభివృద్ధి చెందకూడదన్నదే జగన్ దుర్బుద్ధి అని గొట్టిపాటి ఆరోపించారు. పూటకో మాట మాట్లాడుతూ ప్రజలను గందరగోళానికి గురిచేయడం ఆయన దుర్మార్గపు ఆలోచనల్లో భాగమని అన్నారు. రాష్ట్ర ప్రగతిని అడ్డుకునే ఏ ప్రయత్నాన్ని అయినా సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

# గూడూరులో దేశంలోనే అతిపెద్ద ఫర్నిచర్ పార్క్ రాబోతోంది

దేశానికే ఆదర్శంగా నిలిచిన డ్వాక్రా సంఘాల తరహాలోనే, రాష్ట్రంలో ఇంటికో పారిశ్రామికవేత్త తయారు కావాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. దేశానికి వచ్చే మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని, పారిశ్రామిక అభివృద్ధిలో రాష్ట్రం టాప్‌లో దూసుకుపోతోందని చెప్పారు. ఇందులో భాగంగానే గూడూరులో దేశంలోనే అతిపెద్ద 'మెగా ఫర్నిచర్ పార్క్' రాబోతోందని, దీని ద్వారా దాదాపు 10 వేల మంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చంద్రబాబు ప్రకటించారు. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధితో పాటు పేదలందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించి, సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికీ అందిస్తామని హామీ ఇచ్చారు.

# దోహా చర్చల వేళ అమెరికాకు ఇరాన్ గట్టి వార్నింగ్: శాంతికి సిద్ధం.. యుద్ధానికీ రెడీ!

కూడిన తమ దేశ అణు హక్కుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, అది ఇరాన్ విధించుకున్న 'రెడ్ లైన్' (లక్ష్మణ రేఖ) అని ఆయన తేల్చిచెప్పారు. అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందంలోని కొన్ని కీలక నిబంధనలను పూర్తిగా అమలు చేసే వరకు తాము తదుపరి దశకు వెళ్లబోమని ఇరాన్ స్పష్టం చేసింది. ముఖ్యంగా లెబనాన్‌లో యుద్ధాన్ని ముగించి, దాని సార్వభౌమత్వాన్ని కాపాడటం, ఇరాన్ చమురు ఎగుమతులు, అలాగే వ్యూహాత్మక హర్మూజ్ జలసంధి గుండా నౌకల రాకపోకల భద్రత వంటి అంశాలపై పట్టుబట్టింది. గతంలో 2015 నాటి అణు ఒప్పందం విషయంలో అమెరికా ఇచ్చిన హామీలను ఉల్లంఘించిన తీరును గాలిబాఫ్ ఈ సందర్భంగా విమర్శించారు. లెబనాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య సంబంధాల సాధారణీకరణ కోసం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ప్రయత్నిస్తున్నారని, ఇది ప్రస్తుత అవగాహన ఒప్పందానికి విరుద్ధమని ఆయన ఆరోపించారు. అమెరికా విధించిన ఆంక్షలు (బ్లాకేడ్) తొలగిపోయిన తర్వాత తమ దేశ చమురు ఎగుమతులు పెరిగాయని, ప్రస్తుతం 40 మిలియన్ బారెళ్లకు పైగా చమురును ఎగుమతి చేస్తున్నట్లు గాలిబాఫ్ వెల్లడించారు. ఖతార్ విదేశాంగ మంత్రి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మధ్యవర్తిత్వ చర్చలలో అమెరికా అధికారులు స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్‌లు కూడా పాల్గొంటున్నారు. అవగాహన ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతోనే ఈ దోహా చర్చలు జరుగుతున్నప్పటికీ, ఇరాన్ ఒకవైపు చర్చలకు వస్తూనే.. మరోవైపు సైనికపరంగా యుద్ధానికి సై అనడం అంతర్జాతీయంగా తీవ్ర ఉత్కంఠను రేపుతోంది.

# ప్రతి నెలా 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)



రాష్ట్ర ప్రభుత్వ సామాజిక భద్రత కింద వృద్ధులకు, దివ్యాంగులకు, ఒంటరి మహిళ, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, ఇతర పింఛన్లదారులకు ప్రతి నెలా 1వ తేదీన కచ్చితంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందచేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని 21వ డివిజన్ పరిధిలోని దారావారితోటలో గల ఇందిరా కాలనీలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, మున్సిపల్ అధికారులు, వార్డు సచివాలయ సిబ్బందితో కలిసి ప్రతి ఇంటి వద్దకే వెళ్ళి లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని లబ్దిదారులకు పింఛన్ సొమ్ము అందజేసారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి నెలా ఒంగోలు నగరంలో సుమారు 20 వేల మంది వృద్ధులకు, దివ్యాంగులకు, ఒంటరి మహిళ, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, ఇతర పింఛన్ల దారులకు రాష్ట్ర ప్రభుత్వ సామాజిక భద్రత కింద ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందచేస్తున్నట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్ వెంట ఒంగోలు మున్సిపల్ కమీషనర్ వెంకట క్రిష్ణయ్య, నగర పార్టీ అధ్యక్షులు బందారు మదన్, డివిజన్ నాయకులు కోటపాటి కాశీరావు, గొల్లపూడి బాబురావు, పాలపర్తి లక్ష్మీనారాయణ, వార్డు సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

02.07.26 గురువారం




## శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలు నియంత్రణలో రాజీ ప్రసక్తి లేదు

**చట్టాన్ని అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు**

**జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తున్న ప్రకాశం, మార్కాపురం జిల్లా పోలీసులు**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుంది. జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు ప్రకాశం, మార్కాపురం (తరువాయి 4లో...)



## నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తప్పవు

**జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత హెచ్చరిక**

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 1)

స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ (సర్) కార్యక్రమం లో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత హెచ్చరించారు. బుధవారం దోర్నాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సర్ కార్యక్రమం పై నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యూమరేషన్ డిజిటలైజేషన్ ప్రక్రియలో కొంతమంది సిబ్బంది చాలా వెనుకబడి ఉన్నారని ఇది మంచి పద్ధతి కాదని తెలిపారు. ముగింపు సమయం దగ్గరికి వస్తున్న సూపర్వైజర్స్, బిఎల్వోల తీరులో ఇలాంటి మార్పు రావడంలేదన్నారు. ఇకనుంచి ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా సోకాజ్ నోటీసులతో పాటు సస్పెండ్ చేస్తామని తీవ్రంగా హెచ్చరించారు. రాబోయే రెండు మూడు (తరువాయి 4లో...)

# హెయిర్ స్టైల్ మార్చమన్నందుకు ఎమ్మెల్యేకు ఫిర్యాదు

## కనిగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల నిర్వాకం

## కనిగిరిలో హాట్‌టాపిక్‌గా మారిన విద్యార్థుల వ్యవహారం

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 1)

ప్రభుత్వ పాఠశాలల పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. విద్యార్థుల విద్యతో పాటు వారి నడవడిక పై కూడా దృష్టి పెట్టాలని ప్రభుత్వం ఉపాధ్యాయులను ఆదేశించింది. అందులో భాగంగా కనిగిరి ప్రభుత్వ పాఠశాలలో 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థుల హెయిర్ స్టైల్ జుగుప్సాకరంగా ఉండడంతో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు పల్లా కోటిరత్నం బుధవారం విద్యార్థులను పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారు. మిగతా విద్యార్థులకు కూడా వీరి నడవడిక అలవడే ప్రమాదం ఉండడంతో మీ తల్లిదండ్రులను తీసుకురావాలని వారిని పాఠశాల నుంచి పంపారు. తల్లిదండ్రులను తీసుకురావాల్సిన ఆ విద్యార్థులు ఏకంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర కార్యాలయానికి వెళ్ళారు. అయితే ఆ సమయంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కార్యాలయంలో అందుబాటులో లేరు. కార్యాలయ సిబ్బంది ఏ సమస్య పై వచ్చారని విద్యార్థులను ప్రశ్నించడంతో ఇన్‌ఛార్జి హెచ్ఎం పల్లా కోటిరత్నం పై ఫిర్యాదు చేశారు. మా హెయిర్‌స్టైల్స్‌తో ఆయనకు ఏం పని, ఆయన పై ఫిర్యాదు చేసేందుకే వచ్చామని విద్యార్థులు కార్యాలయ సిబ్బందికి తెలిపారు. ఆశ్చర్యపోయిన ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది ఇన్‌ఛార్జి హెచ్ఎం కు ఫోన్ చేశారు. మీ పాఠశాల విద్యార్థులు ఎమ్మెల్యేను కలిసేందుకు వచ్చారని, వారి హెయిర్ స్టైల్ విషయంలో మీరు జోక్యం చేసుకుంటున్నారని చెప్పడంతో ఆ హెచ్ఎం ఆశ్చర్యానికి గురయ్యారు. విషయాన్ని ఇన్‌ఛార్జి హెచ్ఎం పాఠశాల ప్రధానోపాధ్యాయులైన జి సంజీవి దృష్టికి తీసుకెళ్ళారు. ఈ ఏడాది పదో తరగతి విద్యార్థులు జులై 1 నుండే పాఠశాలకు ఉదయం 8 గంటలకు హాజరు కావాల్సి ఉంది. పాఠశాలలో స్టడీ అవర్స్ కూడా ప్రారంభించాలని రాష్ట్ర విద్యాశాఖ నుంచి ఆదేశాలు వచ్చాయి. అవన్నీ ఈ విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉండడంతో ఏకంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి ఫిర్యాదు చేస్తే ఉపాధ్యాయులు మా జోలికి రారన్న ఉద్దేశ్యంతోనే వారు ఎమ్మెల్యే ఆఫీసుకు ఫిర్యాదు చేసేందుకు వెళ్ళినట్లుగా ఉంది. ఈ విషయం ఉపాధ్యాయుల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. గతంలో కూడా బయటి క్రీడాకారులు పాఠశాల ఉపాధ్యాయుల పై ఎమ్మెల్యే కు ఫిర్యాదు చేసిన పరిస్థితులు ఉన్నాయి. అయితే క్రీడాకారుల వ్యవహార శైలి సక్రమంగా లేకపోవడంతో అప్పట్లో ఆ ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి ఆ సమస్యను తీసుకెళ్ళారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల హెయిర్ స్టైల్, నడవడిక పై ఇప్పటికైనా ప్రత్యేక దృష్టి పెట్టి ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ వారి పిల్లల ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.






# పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం

## అన్ని విధాలుగా అండగా ఉంటుంది

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

(షణ్ముఖ వెలుగు, కొండపి, జులై 1)

పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. బుధవారం ఉదయం టంగుటూరు మండల కేంద్రంలోని పొగాకు వేలం కేంద్రాన్ని ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. వేలం కేంద్రంలో జరుగుతున్న పొగాకు కొనుగోలు ప్రక్రియను, రైతులకు అందుతున్న ధరలను ఆయన క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. పొగాకు బేళ్లను స్వయంగా పరిశీలించి, నాణ్యతకు తగ్గట్టుగా రైతులకు గిట్టుబాటు ధర లభిస్తోందా లేదా అని అధికారులను, అక్కడికి వచ్చిన రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. కిలో పొగాకు ధర రూ. 200 కన్నా తగ్గకుండా కొనాలని కొనుగోలుదారులకు మంత్రి సూచించారు. పొగాకు రైతుల సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులు, ఉన్నతాధికారులతో ఇప్పటికే సమీక్ష సమావేశం నిర్వహించారన్నారు. ఈ వేలం కేంద్రంలో గమనించిన అంశాలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని మంత్రి చెప్పారు. ఎలాంటి 'బిడ్' దాపరికాలకు (నో బిడ్) తావు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వ్యాపారులంతా అన్ని ప్లాట్ఫామ్స్‌లో వేలంలో పాల్గొని రైతులకి సహకరించాలన్నారు. ఈ సీజన్లో ఏ ఒక్క పొగాకు రైతును నష్టపోనివ్వమని ఆయన అన్నారు. రైతుల నుంచి చివరి ఆకు వరకు కొనేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన చెప్పారు. పొగాకు పండించే రైతులు దళారుల చేతిలో మోసపోకుండా, ప్రతి రైతుకూ తాము పండించిన పంటకు సరైన, న్యాయమైన ధర లభించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులకు చెల్లింపులు సకాలంలో జరిగేలా చూడాలని, ఎక్కడా జాప్యానికి తావుండకూడదని అధికారులను ఆదేశించారు. పొగాకు బోర్డు అధికారులు అగ్రికల్చర్, రెవెన్యూ అధికారులు ఈ పొగాకు వేలాన్ని నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. నాణ్యమైన పొగాకు గ్రేడ్‌లకు అంతర్జాతీయ మార్కెట్ అనుగుణంగా ఉత్తమ ధరలు కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పొగాకు పండించే ప్రాంతీయ రైతులు పాల్గొన్నారు.





# 21 ఏళ్ల "ఇనాం" నిషేధానికి తెర

**నాగరాజుపల్లి రైతుల భూమికి భరోసా**

**ఇనాం ముద్ర తొలగి పట్టాలతో రైతన్నకు అండ**

**ఎమ్మెల్యే ఏలూరి కృషితో సాకారమైన కల**

(షణ్ముఖ వెలుగు, మార్టూరు, జులై 1)

భూమి ఉంది.. సాగు చేస్తున్నారు.. తరతరాలుగా అనుభవంలో ఉంది. కానీ రికార్డుల్లో మాత్రం ఆ భూమి రైతుది కాదు! 2004లో ఇనాం భూములుగా ముద్రపడి, నిషేధిత జాబితా (పొజిషన్ లిస్టు)లో చేరిన కారణంగా నాగరాజుపల్లి రైతులు రెండు దశాబ్దాలుగా అష్టకష్టాలు పడ్డారు. చివరకు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవతో ఈ భూములకు ఇనాం ముద్ర తొలగి, పట్టా భూములుగా మారే ప్రక్రియకు మార్గం సుగమమైంది. (తరువాయి 4లో...)



# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

**జిల్లా కలెక్టర్ పి రాజాబాబు**

(షణ్ముఖ వెలుగు, కొండపి, జులై 1)



సింగరాయకొండ వద్ద నున్న ఎన్ హెచ్ 16 ఎమర్జెన్సీ ల్యాండింగ్ రోడ్డు పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. సింగరాయకొండ వద్ద నున్న ఎన్ హెచ్ 16 ఎమర్జెన్సీ ల్యాండింగ్ రోడ్డు పరిధిలో ఇటీవల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల పై బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జిల్లా ఎస్పి వి హర్షవర్ధన్‌రాజు సంబంధిత అధికారులతో కలసి సింగరాయకొండ వద్ద నున్న ఎమర్జెన్సీ ల్యాండింగ్ రోడ్డును పరిశీలించి ఎన్‌హెచ్‌ఏఐ, రవాణా శాఖ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. కనమళ్ల, కలికివాయి, మూలగుంటపాడు గ్రామాలకు చెందిన పలువురు నిత్యం ఏదో ఒక పనిమీద సింగరాయకొండకు వెళ్లడం గాని, అలాగే తమ పొలాలకు వెళ్లడం గాని జరుగుచున్న సమయంలో సరైన రోడ్డు ఆక్సిస్ లేక ప్రమాదాలకు గురవుతున్నారని పలువురు జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మేజర్‌గా రోడ్డు ప్రమాదాలు జరుగుచున్న ప్రదేశాలను పరిశీలించి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. అందులో భాగంగానే బుధవారం సింగరాయకొండ వద్ద గల ఎమర్జెన్సీ ల్యాండింగ్ రోడ్డును పరిశీలించడం జరిగిందన్నారు. ఈ ప్రాంత ప్రజల విజ్ఞప్తి మేరకు ప్రస్తుతం ఉన్న అండర్ పాస్ సదుపాయాన్ని (తరువాయి 4లో...)

# 21 ఏళ్ల "ఇనాం" నిషేధానికి తెర



**మార్టూరు మండలంలో ఏం జరిగింది.**

బాపట్ల జిల్లా మార్టూరు మండలం నాగరాజుపల్లి గ్రామంలోని పలు సర్వే నంబర్ల భూములను రెవెన్యూ రికార్డుల్లో (ఆర్ఎస్ఆర్) ఇనాం భూములుగా వర్గీకరించారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఆ రికార్డుల్లోని 14వ కాలమ్‌లో పట్టాదారుల పేర్లు కూడా నమోదై ఉన్నాయి. అంటే వాస్తవానికి ఇవి పట్టా భూములే అయినప్పటికీ, వర్గీకరణలో ఇనాంగా చూపడంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి.

**2004 నిషేధంతో మొదలైన కష్టాలు**

2004లో ఈ సర్వే నంబర్లను ప్రభుత్వం నిషేధిత జాబితా (పొజిషన్ లిస్టు)లో చేర్చింది. అప్పటి నుంచి ఈ భూములపై ఎలాంటి రిజిస్ట్రేషన్ లావాదేవీలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం (ఎస్ఆర్ఓ)లో జరగలేదు. పట్టాదారు పాసుపుస్తకాలు లేకపోవడంతో 1బి, అడంగల్ పత్రాలు కూడా రైతులకు అందలేదు. ఫలితంగా బ్యాంకు రుణాలు పొందే అవకాశం లేకుండా పోయింది.

ఈ-పంట (ఈ-క్రాప్)లో నమోదుకు నోచుకోలేదు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందని ద్రాక్షగా మారాయి. సుమారు 200 ఎకరాల్లో 280 మంది చిన్న, సన్నకారు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

**రాష్ట్ర స్థాయిలో.. ఎమ్మెల్యే పోరాటం**

ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నడుం బిగించారు. తొలుత జిల్లా స్థాయిలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లతో నిరంతరం సమావేశమై పర్యవేక్షణ కొనసాగించారు. క్షేత్రస్థాయిలో సమస్య పరిష్కారం మందకొడిగా సాగుతుండటంతో, విషయాన్ని నేరుగా రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లారు. రెవెన్యూ మంత్రిని స్వయంగా కలిసి వివరించడంతోపాటు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి కూడా తీసుకెళ్లారు. ఉన్నత స్థాయిలో సమస్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టించడంతో రెవెన్యూ యంత్రాంగం వేగంగా స్పందించి, ఇనాం భూములకు విముక్తి కల్పించే ప్రక్రియను పూర్తి చేసింది.

**ఎమ్మెల్యే ఏలూరి పాత్ర కీలకం...**

జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లతో నిరంతర సమావేశాలు, పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించారు. 2025 డిసెంబరులో కలెక్టర్‌కు లేఖ, వర్గీకరణ సవరణకు విజ్ఞప్తి చేశారు. క్షేత్రస్థాయి పరిష్కారం ఆలస్యం కావడంతో నేరుగా రెవెన్యూ మంత్రి వద్దకు సమస్య తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి, రాష్ట్ర స్థాయిలో ప్రాధాన్యం కల్పించి 200 ఎకరాల్లోని 280 మంది రైతు కుటుంబాలకు ఊరట కలిగించారు.

**280 మంది రైతులకు.. 200 ఎకరాలకు విముక్తి**

నాగరాజుపల్లి రెవెన్యూ పరిధిలో నాగరాజుపల్లి, రాజుపాలెం గ్రామాలకు చెందిన రైతులు ఈ భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఇందులో అత్యధికంగా నాగరాజుపల్లి గ్రామ రైతులే ఉన్నారు. మొత్తం 200 ఎకరాల భూమికి సంబంధించి 280 మంది రైతులకు ప్రభుత్వ చర్యలతో విముక్తి లభించింది. దశాబ్దాలుగా ఎదురుచూసిన పరిష్కారం చివరకు లభించడంతో ఈ రెండు గ్రామాల రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది.

**రెండు దశాబ్దాల నిరీక్షణకు తెర**

ఎట్టకేలకు రెవెన్యూ యంత్రాంగం స్పందించి, వర్గీకరణ సవరణ చేపట్టడంతో నాగరాజుపల్లి రైతులకు పట్టాలు అందాయి. ఏళ్ల తరబడి సాగులో ఉన్న భూములను ఉన్నది ఉన్నట్లుగా పట్టాలు పంపిణీ చేశారు. 2004 నుంచి తమ సొంత భూమిపైనే హక్కు లేక సతమతమైన రైతన్నలు ఇప్పుడు రిజిస్ట్రేషన్, రుణ సదుపాయాలు పొందే వీలు కలగడంతో ఊపిరి పీల్చుకున్నారు. జిల్లా స్థాయి నుంచి సచివాలయం వరకు ఎమ్మెల్యే చేసిన నిరంతర ప్రయత్నాలే ఈ విజయానికి కారణమని రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# వైద్యులు సేవా భావంతో పని చేయాలి



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జులై 1)**

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా బుధవారం చిన్నగంజాం పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక గ్రామీణ వైద్యుడు కట్టిబోయిన సుబ్బారావును ఘణంగా సన్మానిచారు. ఈ సందర్భంగా పాస్టర్స్ మాట్లాడుతూ రాయ్‌ని ఆదర్శంగా తీసుకొని వైద్యులందరూ సేవా భావంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నగంజాం పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు





పునరుద్ధరించడం, అలాగే కనమళ్ళ నుండి సింగరాయకొండ వరకు సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేయడం, అవసరమైన ప్రదేశాల్లో అలర్ట్ స్పీడ్ బ్రేకర్స్ ను ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎమర్జెన్సీ ల్యాండింగ్ రోడ్డు పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్నీ చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్‌హెచ్ఏఐ పీడీ అనిల్ కుమార్‌రెడ్డి, ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, డిటీసీ సుశీల్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వైసిపీ నేతలను అడ్డుకొన్న పోలీసులు





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, జులై 1)**

జిందాల్ స్టీల్ ప్లాంట్ పరిశీలనకు బయలుదేరిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను జమ్మలమడుగులో వైయస్సార్ విగ్రహం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. స్టీల్ ప్లాంట్ పరిశీలనకు బయలుదేరిన వారిలో మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు శెట్టిపల్లి రఘురామిరెడ్డి, రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే దాసరి సుధా, ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి, గోవిందరెడ్డి, రామచంద్రారెడ్డి, మాజీ మేయర్ పాకా సురేష్ వారితో పాటు మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పులి సునీల్ కుమార్, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు సాంబటూరు ప్రసాద్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శివప్రసాద్, బంగారు నాగయ్య యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి జయచంద్రారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తోటా కృష్ణ, జిల్లా కార్యదర్శి రమేష్‌రెడ్డి, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చెండే రవిచంద్రరావు, కడప నార్త్ జోన్ అధ్యక్షులు బిహెచ్ ఇలియాజ్, నాయకులు ఫయాజ్, ఫారూఖ్, బన్న, తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలు నియంత్రణలో రాజీ ప్రసక్తి లేదు

జిల్లాలలో పోలీసులు విస్తృత తనిఖీలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాల పై చర్యలు చేపట్టారు. గంజాయి అక్రమ రవాణాను అరికట్టడంలో భాగంగా 4 కేసులు నమోదు చేసి 19 మంది నిందితులను అరెస్ట్ చేసి సుమారు 267.55 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో కోడిపందాలు, పేకాట, మట్కా వంటి జూద కార్యకలాపాలపై ప్రత్యేక దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న 199 మందిని అదుపులోకి తీసుకోని, 36 కేసులు నమోదు చేసి, వారి వద్ద నుండి రూ.6,14,484 నగదు, 10 మోటార్ సైకిళ్లు, 17 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కోడిపందెలు ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకోని, కేసు నమోదు చేసి, వారి వద్ద నుండి రూ.10,050, 3 కోళ్లు, 3 మోటార్ సైకిళ్లు, 6 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ప్రకాశం,మార్కాపురం జిల్లాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ సత్ప్రవర్తన కలిగి ఉండాలని పోలీసు అధికారులు చెడునడతగల వారికి (రౌడీ షీటర్స్) 850 మందికి కౌన్సిలింగ్ నిర్వహించి, నేరప్రవృత్తిని వీడి గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన వారి పై 510 కేసులు నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్న 387 ప్రదేశాలను గుర్తించి శుభ్రపరచడం జరిగింది. రోడ్లను ఆక్రమించి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న 202 మంది చిరు వ్యాపారులపై టౌన్ న్యూసెన్స్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కోర్టులో జరిమానాలు, శిక్షలు విధింపజేశారు. మోటారు వాహన చట్టం కింద ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలపై మొత్తం 10,098 ఈ చలానా ద్వారా కేసులు నమోదు చేసి, రూ.47,04,861 జరిమానాలు విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 365 మంది వాహనదారులను పట్టుకుని గౌరవ న్యాయస్థానంలో హాజరుపరచగా, గౌరవ న్యాయస్థానం రూ.9,65,000 జరిమానా విధించడంతో పాటు ఇద్దరికి జైలు శిక్ష విధించారు. జిల్లా వ్యాప్తంగా రాత్రి, పగలు గస్తీ నిర్వహిస్తూ అనుమానితులను మీజాణ ద్వారా తనిఖీ చేస్తున్నారు. అవసరమైన మేరకు బైండ్ ఓవర్ చేయడం, కౌన్సెలింగ్ నిర్వహించటం జరిగింది. డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు వారి పరిధిలో గ్రామాలు, వార్డులను సందర్శించి ప్రజలతో ముఖాముఖి మాట్లాడి గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలపై అనర్థాలు, చట్టపరమైన శిక్షలు గురించి అవగాహన కల్పించారు. అలాగే సైబర్ నేరాలు, లోన్ యాప్స్, మహిళ చట్టాలపై, రహదారి భద్రత నియమాలు, హెల్మెట్ వినియోగం, దొంగతనాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, కొత్త క్రిమినల్ చట్టాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు హెచ్చరించారు.

# నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తప్పవు



రోజుల్లో ప్రక్రియను ముగించేందుకు సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, మార్కాపురం ఎస్‌డీసీ సత్యనారాయణ, ఇతర తహసిల్దార్లు పాల్గొన్నారు.

# 3న వైఎస్ఆర్ కడప జిల్లాకు ముఖ్యమంత్రి రాక

**(షణ్ముఖ వెలుగు, వైయస్సార్ కడప,జూలై 1)**



జూలై 3వ తేదీ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైఎస్ఆర్ కడప జిల్లాకు విచ్చేయనున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లి, జెఎస్‌డబ్ల్యూ ఆర్ఎస్ఎల్ ప్లాంట్ సైట్ లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు ఉ.10.30 గం.లకు చేరుకుంటారు. అనంతరం ఉ.10.40 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి 10.45 గంటలకు కన్య తీర్థం బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ సుందరేశ్వర స్వామి దేవస్థానంను దర్శించుకొని తిరిగి 10.55 కు స్టీల్ ప్లాంట్ కు చేరుకుంటారు. 11.05 గంటలకు జెఎస్‌డబ్ల్యూ ఆర్ఎస్ఎల్‌హెవీ సెక్షన్ మిల్ కాంక్రీటు ఫ్లోరింగ్ కార్యక్రమంలో పాల్గొంటారు. 11.10 నుండి 01.35 గంటల వరకు జెఎస్ డబ్ల్యూ ఆర్ఎస్ఎల్ ప్లాంట్ సైట్ ను సందర్శించి ఎక్స్పీరియన్స్ జోన్ సందర్శన, తదుపరి జెఎస్‌డబ్ల్యూ రాయలసీమ లిమిటెడ్ ప్రాజెక్టు నిర్మాణ పనులకు శిలాఫలకం ఆవిష్కరణతో పాటు 400 మెగావాట్ల సోలార్ ప్లాంట్, ఇండస్ట్రియల్ పార్క్‌నకు సంబంధించిన శిలాఫలకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తారు. అనంతరం మ. 2.10 గంటలకు జెఎస్‌డబ్ల్యూ ఆర్ఎస్ఎల్ ప్లాంట్ సైట్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుండి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా బయలుదేరి కుప్పంకు వెళ్లనున్నారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చకండి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)**

కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకు వస్తున్న విబిజి రాంజీ పథకాన్ని రద్దుచేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా డ్వామా పిడికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు సి.ఎస్ సాగర్ మాట్లాడుతూ వీబీజి రాంజీ పథకం అమలు అయితే, కూలీలకు పని తక్కువయి ఉపాధి కూలీల రోజులు తగ్గిపోయే అవకాశం ఉందన్నారు. కొత్తగా వచ్చే పథకానికి 125 రోజులు పని కల్పిస్తా ఉన్నప్పటికీ దాని సరిపడా నిధులు కేటాయించలేదన్నారు.. దానికి కేవలం 12 వేల కోట్లు మాత్రమే కేటాయించారని, అవి ఏమాత్రం సరిపోవు అన్నారు. ఉపాధి కూలీలకు పూర్తిగా సాంకేతిక పద్దతి తీసుకురావడం వల్ల, రెండు పూట్ల హాజరు అనే నిబంధన వల్ల చాలామంది కూలీలకు హాజరుపడకపోవటం జరుగుతుంది. ఫలితంగా ఆ పేద కూలీలు ఉపాధి కి దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. అదేవిధంగా పని ప్రదేశం కూడా ఊరికి దూరంగా ఉండటం వలన, అనేకమంది వృద్దులు, ఒంటరి మహిళలు శ్రమ తీవ్రత చేయటం వల్ల కూలీలు పూర్తిగా ఉపాధి హామీ పథకానికి దూరమయ్యే పరిస్థితి అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ లెక్కల ప్రకారం కేవలం 60 శాతం మంది మాత్రమే ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని, అది కూడా ఈ కొత్త పథకం ప్రారంభం అయితే సరాసరి కూలీలు ఈ పథకంకి దూరమే పరిస్థితి ఉంది. కనుక కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి పాత పద్ధతి కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత-రైతు కూలీ సంఘం నాయకులు మోహన్, సి తిరుమలరావు, వి మోహనరెడ్డి, టి రామకృష్ణ, రాజశేఖర్, శ్యాం, తదితరులు పాల్గొన్నారు.

## రామాలయ విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర





(షణ్ముఖ వెలుగు, పామూరు, జులై 1)

మండలంలోని పుట్టమ నాయుడుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యేతో పాటు కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమాశ్రీనివాస్, కనిగిరి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు కోటపాటి జనార్దనరావు, మండలం పార్టీ అధ్యక్షులు బొల్లా నరసింహ రావు, ఇతర మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకుని గ్రామ ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సమృద్ధిగా ఉండాలని ప్రార్ధించారు.

## లయన్స్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)

డాక్టర్స్ డే సందర్భంగా సమాజ సేవనందిస్తున్న డాక్టర్లు డాక్టర్ హరీష్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ రమణారెడ్డి, డాక్టర్ అవినాష్, చార్టెడ్ అకౌంట్స్ డే సందర్భంగా ఆడిటర్లు చైతన్యరెడ్డి ఆడిటర్ చంద్రికలను హోటల్ స్వాగత్‌లో సత్కరించారు. అనంతరం పివిఆర్ బాలికల పాఠశాలలో ఆరవ తరగతి విద్యార్ధినులకు రుతుక్రమంలో జాగ్రత్తలు అనే అంశం పై డాక్టర్ స్వాతి తిరుగొప్పుల ( బెటూన్ నర్సింగ్ హోమ్ ) అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ నూతన అధ్యక్షులు ధాత్రి గిరినాథ్, కార్యదర్శి కసిబిసి నాగేశ్వరరావు, ట్రెజరర్, నోబుల్ సీనియర్ సభ్యులు మాంటెస్సోరి ప్రకాష్, ఇక్బాల్, రాఘవ, రామకృష్ణ, రాజేష్, అశోక్, ఆనందబాబు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ స్వర్ణ గీతను కలిసిన టీడీపీ నాయకులు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 1)

డాక్టర్స్ డే సందర్భంగా బుధవారం పొదిలి పట్టణంలోని ఏపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీతను ఆమె హాస్పిటల్ నందు పలువురు వైద్యులు, టీడీపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి చిరు సత్కారం చేశారు. పొదిలి మండల ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణ, సెక్రటరీ ఐ నారాయణ, హనుమంతరావు, పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్‌లు ఆమెకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలం

### ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో గోగినేని రామారావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)



ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ఆదేశాల మేరకు ఒంగోలు నగరంలోని 35వ డివిజన్‌లో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు తెలిపారు. ఈ సందర్భంగా గోగినేని రామారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి అనే రెండు చక్రాలతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తోందన్నారు. పేదలు, వృద్ధులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న నిరుపేదలకు ప్రతి నెలా ఆలస్యం లేకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు. వృద్ధులకు రూ.4,000, వికలాంగులకు రూ.6,000, పూర్తిగా మంచానికే పరిమితమైన బాధితులకు రూ.15,000 చొప్పున పెన్షన్లు అందించడం కూటమి ప్రభుత్వ సామాజిక బాధ్యతకు నిదర్శనమని అన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. అదేవిధంగా, ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలాధారం అని పేర్కొంటూ, ప్రతి అర్హులైన ఓటరు తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, అవసరమైతే సంబంధిత దరఖాస్తు ఫారాలను పూర్తి చేసి బీఎల్‌వోలకు త్వరగా అందజేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఓటు రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే శక్తి అని, ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు ఉండేలా అందరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన అన్నారు. పెన్షన్ లబ్ధిదారులు మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం తమ కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తోందని, వైద్య ఖర్చులు, నిత్యావసర అవసరాలను తీర్చుకోవడంలో గొప్ప ఉపశమనం కలుగుతోందని తెలిపారు. ప్రజల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా తీసుకుని పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావుకి కృతజ్ఞతలు తెలియజేస్తూ, కూటమి ప్రభుత్వానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 35వ డివిజన్ అధ్యక్షులు ఎస్‌పిటి రాజేష్, టీఎన్టీయూసీ నాయకులు నాగేశ్వర్ నాయక్, వార్డు డిజిటల్ అసిస్టెంట్ సింగమనేని భాగ్యలక్ష్మి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. "ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి కుటుంబానికి భరోసా, ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలం" అనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ప్రజాసేవను మరింత విస్తృతంగా కొనసాగిస్తుందని గోగినేని రామారావు పేర్కొన్నారు.

# ' మీకోసం ' అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 1)

' మీకోసం ' అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ పి రాజాబాబు స్పష్టం చేశారు. బుధవారం ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీసీఎల్ఏ జయలక్ష్మి అన్ని జిల్లాల కలెక్టర్లతో సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆర్.ఓ.ఆర్, అసైన్మెంట్స్, రీ సర్వే, పట్టాదారు పాస్ పుసకాల పంపిణీ పై జిల్లాల వారీగా సమీక్షించారు. క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ ప్రత్యేకంగా చర్చించారు. గ్రీవెన్స్ అర్జీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. కలెక్టరేట్ నుంచి సంబంధిత ఆర్డీవోలు, సబ్ కలెక్టర్ కార్యాలయానికి అర్జీలను పంపించాలని ఆదేశించారు. తహసీల్దార్లు సంబంధిత డివిజన్ కేంద్రాలకు వచ్చి వీటిని తమ మండలాలకు తీసుకువెళ్లాలని, అనంతరం వీఆర్వోలు తమ మండల కార్యాలయానికి వచ్చి అర్జీలను తీసుకొని క్షేత్రస్థాయిలో పరిష్కారానికి చర్యలు ప్రారంభించాలని చెప్పారు. ఈ దిశగా ప్రత్యేక సర్క్యులర్ జారీ చేయాలని అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ' మీకోసం ' అర్జీల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలను ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా జారీచేసిన సర్క్యులర్ల పైనా డివిజన్, మండల స్థాయి రెవిన్యూ అధికారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కూడా కలెక్టర్ చెప్పారు. అర్జీదారులను కోర్టుకు వెళ్లాలని చెప్పటం కాకుండా రెవెన్యూ అధికారులే మరింత దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో పురోగతి పెరిగేలా చర్యలు తీసుకోవాలనీ ఆయన స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో గ్రీవెన్స్, భూ విభాగాల సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.



## జీవీఎస్ ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిఎస్టి దినోత్సవం






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 1)

మండల కేంద్రమైన ఉలవపాడు జీవీఎస్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రిన్సిపల్ డాక్టర్ జి ఎల్ సుధారాణి అధ్యక్షతన వాణిజ్య శాస్త్ర విభాగం జిఎస్టి దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జిఎస్టి ప్రాముఖ్యతను, సంస్కరణలను గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. వాణిజ్య శాస్త్ర అధ్యాపకురాలు ఎస్ హరిత భారతదేశ జిఎస్టి విధానం గురించి, పన్ను స్లాబులలో వచ్చిన సంస్కరణలు వాటి వల్ల సామాన్య ప్రజానీకం పొందే ప్రయోజనాలను వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యుఎసి కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ మాణిక్యరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ పింఛన్ల పంపిణీలో కో కన్వీనర్ షేక్ ఖాజావలి



(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 1)

రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ప్రతి నెలా అర్హులైన లబ్ధిదారులకు ఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తున్న నేపథ్యంలో గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు కంభం మండలం కందులాపురం బూత్ నెం 40 కో కన్వీనర్ షేక్ ఖాజావలి పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో దాదాపీరాతో కలిసి గ్రామంలోని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర అర్హులైన లబ్ధిదారులకు వారి నివాసాల వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఖాజావలి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పాలనలో భాగంగా పేదలు, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పింఛన్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందజేస్తోందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. పింఛన్ అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన మల్లరెడ్డి

(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జులై 1)

మల్లరెడ్డి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చేలా 38 సంవత్సరాలు ఉపాధ్యాయుడిగా సేవలు అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో వారు పడిన శ్రమ అర్వచనీయం అని మండల విద్యాశాఖాధికారులు బి అజయ్ బాబు, ఎన్ కోటేశ్వరరావు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె శ్రీనివాసులు, యుటిఎఫ్ రాష్ట్ర అడిట్ కమిటీ సభ్యులు సిద్ధం పాపారావులు కొనియాడారు. మండలంలోని మున్నంవారిపాలెం మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేస్తున్న మల్లరెడ్డికి బుధవారం పాఠశాల ప్రాంగణంలో ఐ ఉషాశ్రీ అధ్యక్షతన అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎం మల్లరెడ్డి పాఠశాల అభివృద్ధికి బాటలు వేశారని కొనియాడారు. వృత్తినే దైవంగా భావిస్తూ ఎందరినో మల్లరెడ్డి మాస్టారు ఉన్నతులుగా తీర్చిదిద్దారన్నారు. వారి అంకితభావాన్ని కొనియాడుతూ వారి ఆశయాలను, మార్గదర్శకత్వాన్ని కొనసాగింస్తామని తెలిపారు. అనంతరం మల్లరెడ్డిని గ్రామ ప్రముఖులు, ఉపాధ్యాయ నాయకులు దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు బి అజయ్‌బాబు, ఎన్ కోటేశ్వరరావు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె శ్రీనివాసులు, యుటిఎఫ్ రాష్ట్ర అడిట్ కమిటీ సభ్యులు సిద్ధం పాపారావు, ఏపిటిఫ్ నాయకులు అర్ శ్రీనివాసరెడ్డి, జి శేషయ్య, జనవిజ్ఞాన వేదిక నాయకులు కుర్రు రామారావు, రిటైర్డ్ హెచ్ఎం మురళి మోహన్, మల్లరెడ్డి సోదరులు ఎమ్ శ్రీశైలంరెడ్డి, శంకరరెడ్డి, గ్రామ పెద్దలు ఎం శంకరరెడ్డి, కే వెంకటేశ్వర్లురెడ్డి, మునిరత్నం, ఉపాధ్యాయులు ఎమ్ విజయకుమారి, బాజిబాబు, నీరజ, విద్యా సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.





# ఎస్‌టియు ఏపీ సభ్యత్వ నమోదు క్యాంపెయిన్






(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జులై 1)

మండల శాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలలో ఎస్‌టియు ఏపీ సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు ఏపీ మార్కాపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ దేశా నాయక్, జిల్లా కార్యదర్శి ఆర్ మాలకొండా నాయక్ , మండల గౌరవ అధ్యక్షులు జె వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు కె శ్యాముల్, మండల అసోసియేట్ అధ్యక్షులు దేవా ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి డి తిరుపతి నాయక్, తదితరులు పాల్గొన్నారు. క్యాంపెయిన్‌లో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వం ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు కొరకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం చేయాలని, లేని పక్షంలో అర్హత మార్కులు తగ్గించి, ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలని, అలాగే మండలంలో ఖాళీ గా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను అకడమిక్ ఇన్ స్ట్రక్టర్స్ ద్వారా తక్షణమే భర్తీ చేయాలి, ఉన్నత పాఠశాలలో అసంపూర్ణంగా ఉన్న అదనపు తరగతి గదులను వెంటనే మనబడి- మన భవిష్యత్తు కార్యక్రమం ద్వారా పూర్తి చేయాలని, ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన డి ఏ ప్రకటించాలని, పిఆర్సి కమిటీని వేయాలని, జిల్లా విభజన ప్రక్రియలో ఉద్యోగుల స్థానికతను ప్రామాణికంగా తీసుకోవాలని కోరారు.

# బిల్లులు లేకుంటే కఠిన చర్యలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 1)

మార్కాపురం మండలంలోని భవాని సీడ్ హౌస్, మార్కాపురం నందు సహాయ వ్యవసాయ సంచాలకులు డి బాలాజీ నాయక్ , మండల వ్యవసాయ అధికారి కే బుజ్జి బాయి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరగింది. ఈ తనిఖీలో షాప్ లో ఉన్న రిజిస్టర్ , షాప్ లో ఉన్న స్టాక్ లో వ్యత్యాసం ఉండడం వాళ్ళ రూ.79,100 వరుకు స్టాక్ ను నిలిపి వేయడం జరిగింది. అలాగే రైతులకి బిల్లులు ఇవ్వాలని లేనియెడుల కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# సినిమా థియేటర్స్‌లో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

## జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 1)

సినిమా థియేటర్స్‌లో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ, లైసెన్సుల రెన్యువల్‌కు అవసరమైన అనుమతులతో పాటు ప్రేక్షకులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి సినిమా థియేటర్స్ యాజమాన్యాలకు సూచించారు. బుధవారం ఒంగోలు కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, సంబంధిత శాఖల అధికారులు, సినిమా థియేటర్స్ యాజమాన్యాల ప్రతినిధులతో సమావేశమై, జిల్లాలోని సినిమా థియేటర్స్ నిర్వహణ, లైసెన్సుల రెన్యువల్, భద్రతా ప్రమాణాల అమలు, ప్రేక్షకులకు మెరుగైన సౌకర్యాల కల్పన తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి మాట్లాడుతూ, సినిమా హాళ్లలో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అగ్నిమాపక, విద్యుత్, భవన భద్రత, పారిశుద్ధ్యం తదితర అంశాల్లో నిర్దేశించిన ప్రమాణాలను అమలు చేయాలని ఆదేశించారు. లైసెన్సుల రెన్యువల్‌కు సంబంధించిన దరఖాస్తులను సకాలంలో సమర్పించి, అవసరమైన అనుమతులు, ధ్రువపత్రాలు పూర్తి స్థాయిలో అందజేయాలని సినిమా హాల్ యాజమాన్యాలకు సూచించారు. ప్రేక్షకులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించడం ప్రతి సినిమా థియోటర్స్ యాజమాన్యం బాధ్యత అని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు తగిన ఏర్పాట్లు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, అగ్నిమాపక పరికరాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆమోదిత చిత్రాలను (2 నిమిషాలు) సినిమా థియెటర్స్ లో ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా లో మొత్తం 41 సినిమా థియేటర్స్ వుండగా, అందులో 30 సినిమా థియెటర్స్ నడుపబడుచున్నవని, వీటికి సంబంధించి ప్రభుత్వ అనుమతులు, లైసెన్సుల రెన్యువల్, పారిశుధ్య నిర్వహణ, భద్రతా ప్రమాణాల అమలు, ప్రేక్షకులకు మెరుగైన సౌకర్యాల కల్పన తదితర అంశాలను పరిశీలించేలా రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో ఒంగోలు ఆర్డిఓ శ్రీ చంద్రశేఖర్ నాయుడు, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీ సాయి, జిల్లాలోని మున్సిపల్ కమీషనర్లు, తహసిల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు, సినిమా థియెటర్స్ యాజమాన్యాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

## ఆర్థిక ఇబ్బందులున్నా పథకాల అమలు

## లింగసముద్రంలో పింఛన్లు అందజేసిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 1)

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. లింగసముద్రం పంచాయతీలోని రామకృష్ణాపురంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్వయంగా పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ మొత్తాన్ని అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పింఛన్ల రూపంలో లింగసముద్రం మండలంలో ప్రతినెలా 5133 మంది లబ్ధిదారులకు 2.25 కోట్ల రూపాయలు అందజేస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధితోపాటు సంక్షేమం కూడా ఘనంగా అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం కేవలం అరకొర సంక్షేమ పథకాలు అమలుచేసి, అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ నేతలకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ వంకాయలపాటి మాల్యాద్రి, పార్టీ నాయకులు అడపా రంగయ్య, చిరుతోటి బాలకోటయ్య, పూరిమిట్ల బాలకోటయ్య, సోంపల్లి మనోహర్, అర్థాకుల చినసత్యం, పెద్దసత్యం, ఎలిపాటి పుల్లయ్య, బొజ్జా శ్రీనివాసులు, కిలారి రమణయ్య, దేవకి సుబ్రహ్మణ్యం, అడపా నరసయ్య, కమ్మిశెట్టి సుబ్బరాయుడు, బింకం శేషయ్య, జంపాల శివ, కిష్టయ్య, శ్రీను, చెంబేటి మాల్యాద్రి, బొచ్చు మాల్యాద్రి, చప్పిడి కొండలు, మనోజ్, రమణయ్య, రామకేశవులు, హనుమంతు, అన్ని గ్రామాల నాయకులు పాల్గొన్నారు.





# ఈ రవాణా పర్మిట్‌లను ప్రారంభించిన ఎఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసాహెబ్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 1)

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీలలో ఈ రవాణా పర్మిట్ సేవలను బుధవారం నుండి వ్యవసాయ మార్కెట్ కమిటీ పొదిలిలో చైర్మన్ సయ్యద్ ఇమామ్ సాహెబ్ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో రైతులు, వ్యాపారులు, రవాణాదారులు ఈ డిజిటల్ విధానాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని సిబ్బంది పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ ఇమాంసా మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీలలో పారదర్శకతను పెంపొందించడం, సేవలను వేగవంతం చేయడం, నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించడం లక్ష్యంగా మన ముఖ్యమంత్రి, మార్కెటింగ్ శాఖ మంత్రి అచ్చెంనాయుడు ఎంతో దూర దృష్టి తో ఈ-రవాణా పర్మిట్ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఇక పై మార్కెట్ కమిటీల పరిధిలో రవాణా పర్మిట్ కోసం నగదు చెల్లింపులు పూర్తిగా రద్దు చేయబడినట్లు తెలిపారు. అన్ని రకాల రుసుములు, యూపీఐ, ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం, నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ చెల్లింపు విధానాల ద్వారా మాత్రమే చెల్లించాలని సూచించారు. చెల్లింపు పూర్తయిన వెంటనే ఈ-రవాణా పర్మిట్ జారీ అవుతుందని చెప్పారు. అలాగే, మార్కెట్ కమిటీ లైసెన్స్ కలిగిన వ్యాపారులు తప్పనిసరిగా ఈ-లైసెన్స్, ఈ-రిసీటు విధానాన్ని ఉపయోగించాలని, వాహనదారులు క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా సులభంగా ఈ-పర్మిట్ పొందవచ్చని వివరించారు.

లైసెన్స్ లేకుండా వ్యాపారము చేయు వారిని ఈ విధానములో గుర్తించి వారికి కూడా లైసెన్స్ మంజూరు చేయిస్తామన్నారు. చెల్లుబాటు అయ్యే ఈ-రవాణా పర్మిట్ లేకుండా వ్యవసాయ ఉత్పత్తులను రవాణా చేయడం నిబంధనలకు విరుద్ధమని, అటువంటి సందర్భాల్లో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు, వ్యాపారులు, రవాణాదారులు ఈ నూతన విధానాన్ని సద్వినియోగం చేసుకొని మార్కెట్ కమిటీల ఆధునికీకరణకు సహకరించాలని సయ్యద్ ఇమామ్ సాహెబ్ కోరారు. అంతేగాక ఈ-రవాణా పర్మిట్ విధానంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రింట్, ఎలక్ట్రానిక్ , సోషల్ మీడియా సంస్థలు విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ డిజిటల్ సంస్కరణ రైతులకు మరింత పారదర్శకమైన, వేగవంతమైన సేవలను అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. చెక్‌పోస్ట్ సిబ్బందిని పారదర్శకంగా ఈ పర్మిట్ విధానములోనే మార్కెట్ ఫీజు వసూలు చేయవలసిందిగా ఆదేశించారు.

# శ్రీ పాతాళ నాగేశ్వరస్వామి ఆలయంలో వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జులై 1)

గిద్దలూరు పట్టణంలోని శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ లక్ష్మీ గణపతి స్వామి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా దేవాదాయ కార్యనిర్వహణ అధికారి ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయ కమిటీ సభ్యులు, భక్తులతో కలిసి మహోత్సవంలో పాల్గొని, ఈ ప్రతిష్ఠ కార్యక్రమం విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాల కట్టడికి ఎన్‌ఫోర్స్‌మెంట్ ముమ్మరం

## పేకాట స్థావరం పై పోలీసుల దాడి

## రూ.1,37,740 నగదు స్వాధీనం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)

ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాల పై ప్రత్యేక పోలీసు బృందాలు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ సీఐ కమలాకర్ ఆధ్వర్యంలో సిసిఎస్ ఎస్ఐ వెంకటేశ్వర్‌రెడ్డి, టాస్క్‌ఫోర్స్, సిసిఎస్ సిబ్బంది కలసి మంగళవారం సాయంత్రం వివి పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో పోకూరు గ్రామ పొలాల్లో అక్రమంగా కోతముక్క, పేకాట ఆడుతున్న 5 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 5 సెల్ ఫోన్లు, 2 మోటర్ సైకిళ్ళు, రూ.1,37,740 నగదును స్వాధీనం చేసుకున్నారు. వారిని వీవీ పాలెం పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. జూద క్రీడలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అలాగే జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి కార్యక్రమాలకు సంబంధించి సమాచారం ఉంటే వెంటనే డయల్ 112 నంబర్‌కు లేదా పోలీసు వాట్సాప్ నంబర్ 9121102266కు మెసేజ్ ద్వారా తెలియజేయాలని ప్రజలను కోరారు.

# నూతన తాగునీటి బోర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జులై 1)

గిద్దలూరు పట్టణంలోని 2వ వార్డు, నరసింహస్వామి మెట్ల మార్గంలో ఏర్పాటు చేసిన నూతన త్రాగునీటి బోర్‌ను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో ఉండేలా ఈ బోర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. అనంతరం స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్, ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశంపార్టీ నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా పేదరిక నిర్మూలన, సామాజిక భద్రతే ధ్యేయం

రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి







**(షణ్ముఖ వెలుగు, కొండపి, జులై 1)**

రాష్ట్రవ్యాప్తంగా పేదరిక నిర్మూలన, సామాజిక భద్రతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లను పంపిణీ చేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చెప్పారు. బుధవారం మండలంలోని కట్టుబడిపాలెం గ్రామంలో ఎన్టిఆర్ బరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం చూడటమే ప్రభుత్వ లక్ష్యమని, రూపాయి అవినీతి లేకుండా, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ నేరుగా వారి ఇంటి వద్దకే పెన్షన్లు అందిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రకాశంజిల్లా వ్యాప్తంగా మొత్తం 2,17,573 మందికి 94కోట్ల 82 లక్షల 77 వేల రూపాయలు ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. కొండేపి మండలంలో మొత్తం 6,063 మందికి రెండు కోట్ల అరవైదు లక్షల నలభై ఒక్క వేల రూపాయలు అందిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల పెన్షన్ల పంపిణీ కోసం ప్రభుత్వం సుమారు రూ. 2,711.79 కోట్లు విడుదల చేస్తోందన్నారు. రాష్ట్రంలో దాదాపు 62.19 లక్షల మంది వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర వర్గాల వారు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారన్నారు.

ప్రతి ఇంటికీ అందుతున్న పథకాల ఫలాలు

కట్టుబడిపాలెం సభలో మంత్రి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విప్లవాత్మక సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం కేవలం హామీలు ఇవ్వడమే కాకుండా, వాటిని నూటికి నూరు శాతం అమలు చేస్తూ ప్రజా సంక్షేమ రాజ్య స్థాపనకు కట్టుబడి ఉందన్నారు. వృద్ధులు, వితంతువులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, ఎయిడ్స్ బాధితులకు నెలకు రూ.4,000 అలాగే దివ్యాంగులకు నెలకు రూ.6,000 చొప్పున పెన్షన్ అందిస్తూ వారి జీవితాల్లో ప్రభుత్వం కొండంత భరోసానిచ్చింది. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి రూ.15,000 వరకు పెన్షన్ అందజేస్తోందన్నారు. అన్నదాతకు అండగా రైతు సంక్షేమమే ధ్యేయంగా పెట్టుబడుల మద్దతు, ఉచిత పంటల భీమా, సకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీలను అందిస్తూ వ్యవసాయాన్ని పండుగలా మార్చిందన్నారు. మహిళా సాధికారతకు పొదుపు సంఘాల మహిళలకు ఆర్థిక చేయూతనిస్తూ, వారిని స్వయం ఉపాధి రంగాల్లో రాణించేలా ప్రత్యేక పథకాలను ప్రభుత్వం రూపొందించిందని ఆయన చెప్పారు. పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచి, ఉచిత వైద్య సేవలను మరింత బలోపేతం చేయడం జరిగిందన్నారు. తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి రూ.13 వేల రూపాయల చొప్పున అందజేస్తున్నామన్నారు. దీపం పథకం గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. స్త్రీ శక్తి, దివ్యాంగ శక్తి పథకం ద్వారా మహిళలకు, దివ్యాంగులకు ఉచిత బస్ సౌకర్యం కల్పించామన్నారు. అన్నా క్యాంటీన్ల ద్వారా 5 రూ.లకే కడుపు నిండా అన్నపెట్టి పేద ప్రజలకి ఆసరాగా నిలుస్తున్నట్లు ఆయన తెలిపారు. మా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదనీ.. చేతల ప్రభుత్వం అని చెప్పారు. సమాజంలో చివరి వరుసలో ఉన్న వ్యక్తికి కూడా సంక్షేమ ఫలాలు అందాలనేదే ప్రభుత్వ ఆశయమన్నారు. ఈ గ్రామానికి గతంలో రోడ్డు లేదని నేను రోడ్డు వేశాకే ఈ గ్రామానికి వస్తానని చెప్పి రోడ్డు వేసిన తర్వాత ఈ గ్రామానికి వచ్చానని మంత్రి చెప్పారు. అదే విధంగా ఈ గ్రామానికి బస్సు వారం రోజుల్లో బస్సు సౌకర్యం కూడా కల్పిస్తానని చెప్పారు. ఎస్.సి కాలనీలో రోడ్లు, కాలువలు కూడా మార్చి లోపు పూర్తి చేస్తానన్ని హామీ ఇచ్చారు. ఇక్కడ అంకమ్మ తల్లి గుడికి కూడా ప్రభుత్వం ద్వారా నిధులు ఇప్పిస్తానన్నారు. అనంతరం స్వయం సహాయక సంఘాల మహిళలకి గ్రూప్ ద్వారా మంజూరు అయిన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అంతకు ముందు కట్టుబడిపాలెం గ్రామంలో 42 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లు, సైడు కాల్వలను అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి నారాయణ, సాంఘీక సంక్షేమ శాఖ జిల్లా అధికారి లక్ష్మానాయక్, ఇతర మండల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సర్వీస్‌ను పూర్తిగా పరిగణలోకి తీసుకోవాలి





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1)**

ప్రకాశం జిల్లా డీఈవో సివి రేణుక అధ్యక్షతన గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో బైఫర్‌కేషన్, వర్క్ అడ్జస్ట్మెంట్ అంశాల పై, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కిలారి వెంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్ హై కలిసి సంయుక్తంగా డీఈవోకి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. గ్రేడ్ 2 హెడ్మాస్టర్ పోస్టులు అన్నీ మేనేజ్మెంట్లను జోనల్ పోస్టులుగా ఆర్గనైజ్ చేయాలి. ఉద్యోగుల విభజన సందర్భంలో జనాభా దామేషా ప్రకారం పోస్టులను విభజన చేయాలని, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల విభజన సందర్భంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్లు పాటించాలని, అంతర్ జిల్లాల బదిలీలు, ఎయిడెడ్ ఉపాధ్యాయులు, రివర్షన్ తీసుకున్న ఉపాధ్యాయుల సర్వీస్ ను పూర్తిగా పరిగణలోకి తీసుకోవాలని, జూనైల్ డయాబెటిస్ గల పిల్లల తల్లిదండ్రులకు కూడా ప్రయారీటి కలిగించాలని, మెంటల్లి రిటైర్డ్ అయినా స్పౌజ్ వారి ఉద్యోగులకు ప్రయారిటీ కల్పించాలని సీనియార్టీ వయసును బ్యాలెన్స్ చేస్తూ ఫీడర్ క్యాడర్ సీనియార్టీని తీసుకోవాలని డీఈఓకి యుటిఎఫ్ సంఘం పక్షాన ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

## ప్రొద్దుటూరు ఆర్యవైశ్య ప్రముఖులు సివి సురేష్‌కు రాష్ట్ర స్థాయిలో సముచిత స్థానం



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, జులై 1)**

స్థానిక ఆర్యవైశ్య సభ కార్యవర్గ సభ్యులు, ప్రముఖ న్యాయవాది సి వి సురేష్ సేవలకు రాష్ట్ర స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. ఆర్యవైశ్య సమాజానికి ఆయన అందిస్తున్న నిరంతర సేవలను గుర్తిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆయనను లిరాష్ట్ర లీగల్ అడ్వైజర్ (న్యాయ సలహాదారు)గా నియమించింది. సి వి సురేష్ గత కొంతకాలంగా ప్రొద్దుటూరు ఆర్యవైశ్య సభలో కార్యవర్గ సభ్యుడిగా ఉంటూ, సమాజ సేవా కార్యక్రమాల్లో ఎంతో చురుగ్గా పాల్గొంటున్నారు. ముఖ్యంగా న్యాయపరమైన అంశాల్లో సమాజ శ్రేయస్సు కోసం ఆయన అందించిన సేవలను రాష్ట్ర మహాసభ ప్రత్యేకంగా అభినందించింది. ఆయన నిబద్ధతను, సేవా గుణాన్ని గుర్తించి ఈ కీలక బాధ్యతలను అప్పగించినట్లు మహాసభ ప్రతినిధులు తెలిపారు.

పలువురి హర్షం-శుభాకాంక్షల వెల్లువ

సి వి సురేష్ రాష్ట్ర లీగల్ అడ్వైజర్‌గా నియమితులవ్వడం పట్ల ప్రొద్దుటూరు ఆర్యవైశ్య సంఘం నాయకులు, స్థానిక ప్రముఖులు మరియు మిత్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వారి నాయకత్వంలో లీగల్ సెల్ మరింత బలోపేతం అవుతుందని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యులకు వారి సేవలు ఎంతో ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## పేదలందరికీ అండగా కూటమి ప్రభుత్వం

### వృద్ధులను ఆప్యాయంగా పలకరించిన ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, జులై 1)**

పేదలందరికీ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. దోర్నాల మండలం కొర్రపోలు చెంచుతాండాలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఎరీక్షన్ బాబు మాట్లాడుతూ లబ్ధిదారులకు రూ.4 వేలు ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. ఓ వైపు సంక్షేమ పథకాలు, మరోవైపు అభివృద్ధి సమపాళ్లలో రంగరించి పాలన సాగిస్తున్నారని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమల ఏర్పాటు చేస్తున్నారని వివరించారు. రాష్ట్రాని ఐటీకి చిరునామాగా మార్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని గుర్తు చేశారు. రోడ్ల అభివృద్ధికి రూ.కోట్ల నిధులను వెచ్చిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. వృద్ధులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం దోర్నాలలోపలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయనవెంట మండల కన్వీనర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జులై 1)**

గిద్దలూరు పట్టణంలోని 11వ వార్డులో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రతి అర్హులైన పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందేలా కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. మన నియోజకవర్గంలో 38,229 మంది లబ్ధిదారులకు రూ.17,22,33,000లు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర లబ్ధిదారులకు ప్రతి నెలా ఇంటి వద్దకే పెన్షన్ అందించే కార్యక్రమం ప్రజలకు ఎంతో భరోసానిస్తోందని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, వార్డు ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## దాసరి చంద్రశేఖర్‌కు డాక్టర్స్ డే సందర్భంగా అరుదైన గౌరవం



**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, జులై 1)**

బుధవారం సాయంత్రం ఉప్పుటూరు పెద్దలు, గ్రామస్తులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ గ్రామంలో ఎంతో అంకితభావంతో, నిస్వార్ధంగా, నిబద్ధతో అందిస్తున్న ఉత్తమ సేవలను గుర్తిస్తూ ప్రభుత్వ వైద్యులకి దుస్సాల్వాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఉప్పుటూరు పెద్దలు పాలేరు సుబ్బయ్య, సచివాలయ సిబ్బంది విప్పర్ల రామారావు మాట్లాడుతూ డాక్టర్ దాసరి చంద్రశేఖర్ ఉప్పుటూరుకు వచ్చినప్పటి నుంచి ఎంతో అంకితభావంతో నిస్వార్ధంగా అవసరమైన దానికన్నా ఎక్కువగానే, కేవలం ఆసుపత్రిలో ఉండి రోగులకు వైద్య సేవలు అందించడమే కాకుండా, రోగాలు రాకుండా ముందుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి గ్రామంలో పలుచోట్ల పలుమార్లు రకరకాల కార్యక్రమాలు చేపట్టారని, అంతేకాకుండా అన్ని ప్రత్యేక వైద్య దినాల్లో పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టారని, నేడు వారి ప్రతిభ ఉప్పుటూరికే పరిమితం కాకుండా యోగేంద్రలో జిల్లా నోడల్ అధికారిగా బాధ్యతలు చేపట్టి, జిల్లా మొత్తం ఉప్పుటూరు గర్వించే విధంగా ప్రసిద్ధిగాంచారని, గౌరవ బాపట్ల జిల్లా కలెక్టర్ నుండి కూడా పలుసార్లు ప్రశంసలు మరియు ఉత్తమ అధికారిగా కూడా అవార్డు అందుకున్నారని, ఇలాంటి ఉన్నతమైన వైద్యుడు మన ఉప్పుటూరుకు దొరకడం మన అదృష్టంఅని, ప్రస్తుతం రోజుల సంఖ్య కూడా విపరీతంగా పెరిగిందని, మొన్న వైద్యులు యోగాంధ్రలో ఉండడంవల్ల, మా డాక్టర్ ఏడంటూ రోగులు ఎంతో మనస్థాపానికి గురయ్యారని డాక్టర్ సేవలపై ప్రశంసల జల్లు కురిపించారు. అనంతరం డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉప్పుటూరులో వాటర్ ట్యాంక్ నుండి ఇంటింటికి లభ్యమయ్యే నీరు ఎలాంటి శుద్ధికి నోచుకోవడం లేదని, సైడ్ కాలువలు లేకపోవడం వల్ల మురుగు నీరు రోడ్ల మీద ప్రవహిస్తుందని, దోమలు గుడ్లు పెట్టి స్వైర విహారం చేస్తున్నాయని, ప్లాస్టిక్ వాడకం ఇంకా తగ్గించాలని, ఈ మార్పు అంతా మన నుండే స్వచ్ఛందంగా మొదలవ్వాలని, గ్రామస్తులందరూ సమైక్యభావంతో కలిసిమెలిసి ప్రభుత్వ సహకారంతో మన ఉప్పుటూరు గ్రామంలో పలుమార్పులు తీసుకుని వచ్చి, రోగం వచ్చిన తర్వాత వైద్యం అందించే దానికన్నా, రోగాలు రాకుండా నిర్మూలించి, ఉప్పుటూరు గ్రామాన్ని ఆరోగ్యకరమైన స్వచ్ఛతా గ్రామంగా మార్చడమే నా లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు సుబ్బారావు, పాలేరు శ్రీనివాసరావు, షేక్ బాజీ, గుమ్మా శేఖర్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ తెలుగుజాతికి గర్వకారణం

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### అన్నగారి ఆశయాలను చంద్రబాబు కొనసాగిస్తున్నారు

### లింగసముద్రంలో ఎన్టీఆర్ కాంస్య విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఇంటూరి





**(షణ్ముఖ వెలుగు కందుకూరు, జూలై 1)**
తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని లింగసముద్రంలో ఏర్పాటు చేస్తున్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద విగ్రహ నిర్మాణ పనులకు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు మాట్లాడుతూ మండలంలోని పార్టీ నాయకులందరూ కలిసి విగ్రహ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం పట్ల వారిని అభినందించారు. తెలుగుజాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని, పేదలకు కూడు, గుడ్డ, నీడ అందించాలన్న సంకల్పంతో అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఎన్టీఆర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అన్ని వర్గాల ప్రజలు ఇప్పటికీ ఘనంగా జరుపుకోవడం చూస్తున్నామన్నారు.



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని నాగేశ్వరరావు అన్నారు. ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో విగ్రహ నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేసి ప్రారంభిస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈనెల 4వ తేదీన కందుకూరులోని మార్కెట్ కమిటీ ఆవరణలో జరిగే నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార వేడుకలకు మండలం నుంచి అధిక సంఖ్యలో తరలిరావాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అలాగే కందుకూరులోని టీఆర్ఆర్ కాలేజీలో వారం రోజుల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు కాబోతోందని, నిరుద్యోగ యువకులు శిక్షణ పొంది ఉపాధి పొందాలని, ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతమైన లింగసముద్రం మండలానికి చెందిన వారు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, ప్రధాన కార్యదర్శి అడపా రంగయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ వంకాయలపాటి మాల్యాద్రి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పూరిమిట్ల మాల్యాద్రి, పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం, సోంపల్లి మనోహర్, రాజారపు మాలకొండయ్య, షేక్ నాయబ్ రసూల్, గొర్రెపాటి సాంబయ్య, షేక్ రఫీ, చెంచురామయ్య, మద్దెల రామారావు, పల్లపోతు వెంగళరావు, అడపా నరసయ్య, బాలకోటయ్య, సత్యం, బ్రహ్మారెడ్డి, ఇంకా పలు గ్రామాల అధ్యక్షులు, నాయకులు హాజరయ్యారు.

## సర్ కార్యక్రమం పై అప్రమత్తంగా ఉండాలి

### టీడీపీ పార్లమెంట్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు







**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూలై 1)**
ఓటరు జాబితాలకు సంబంధించి ప్రస్తుతం జరుగుతున్న సర్ కార్యక్రమంపై కూటమి పార్టీల నేతలు, బిఎల్ఎ లు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. టిడిపి నెల్లూరు పార్లమెంట్ కమిటీ సమావేశం బుధవారం నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో జరిగింది. పార్లమెంట్ అధ్యక్షులు బీద రవిచంద్ర యాదవ్, మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వేమిరెడ్డి ప్రశాంతి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కాకర్ల సురేష్‌తో కలిసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. కొన్ని చోట్ల బూత్ లెవల్ అధికారులు కనీస అవగాహన లేకుండా విధులు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలు నింపడం, వాటిని అప్ లోడ్ చేయడం కూడా తెలియడం లేదన్నారు. అలాంటి చోట్ల సర్ కార్యక్రమం సరిగా సాగడం లేదని, ఈ విషయాన్ని కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లి మార్పులు జరిగేలా చూడాలని ఎమ్మెల్యే నాగేశ్వరావు సూచించారు. సర్ కార్యక్రమం ముగిసిన తర్వాత రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తే తప్పక విజయం సాధిస్తామని అన్నారు. కందుకూరు నియోజవర్గానికి చెందిన పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఉన్నం వీరాస్వామి, అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ సమావేశంలో పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జూలై 1)**
మార్కాపురం విద్యుత్ కార్యాలయంలో ట్రాన్స్‌ఫార్మర్ల టెక్నీషియన్‌గా పనిచేస్తున్న యువకుడు భీమనబోయిన వెంకటేశ్వర్లు (30) విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందిన సంఘటన బుధవారం ఉదయం10 గంటలకు జరిగింది. మృతుడు తర్లుపాడు గ్రామం, ముదిరాజ్ కాలనీకి చెందిన భీమనబోయిన వెంకటేశ్వర్లు సుమారు10 సంవత్సరాల నుండి మార్కాపురం కరెంట్ ఆఫీస్ లోనే స్తంభాలు తయారు చేసే చోట రోజు పనిచేసేవాడు. ఇతనికి భార్య, ఇద్దరు సంతానం కలరు. మృతుడు వెంకటేశ్వర్లు నిత్యం కూలి పని చేస్తూ జీవనం గడిపేవాడు. ఇతను చనిపోవడంతో వారి కుటుంబం దిక్కులేనిది అయిపోయిందని వారి కుటుంబీకులు, బంధుమిత్రులు శోకసముద్రంలో మునిగిపోయారు. వీరి కుటుంబాన్ని అన్ని విధాల ప్రభుత్వమే ఆదుకోవాలని ఆ పేద కుటుంబీకులు, బంధుమిత్రులు కోరుతున్నారు. వారిని పరామర్శించేందుకు వారి బంధుగణం, కాలనీ ప్రజలందరూ ఈ మరణ వార్త వినగానే వారందరూ కన్నీరు మున్నీరయ్యారు.

## నిరుపేద ఆర్యవైశ్యులకు ఉచితంగా ఫిజియోథెరపీ సేవలు





**(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, జూలై 1)**
అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మైదుకూరు పట్టణంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మైదుకూరుకు చెందిన ప్రముఖ ఫిజియోథెరపీ నిపుణులు లిడాక్టర్ బచ్చు సునీల్‌ని క్లబ్ ప్రతినిధులు శాలువాతో ఘనంగా సత్కరించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత డాక్టర్ బచ్చు సునీల్ మాట్లాడుతూ సమాజ సేవలో తన వంతు పాత్రగా, ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద ఆర్యవైశ్యులకు ఉచితంగా ఫిజియోథెరపీ సేవలు అందిస్తాననిలి ప్రకటించారు. ఆయన తీసుకున్న ఈ నిర్ణయం పట్ల వాసవి క్లబ్ సభ్యులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

ఈ సన్మాన మహోత్సవంలో వాసవి క్లబ్ రీజనల్, డిస్ట్రిక్ట్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దొంతు సుబ్రహ్మణ్యం వాసవి క్లబ్ అజుజ ఆఫీసర్ సూరె సుబ్బరాజు, మైదుకూరు వాసవి క్లబ్ చైర్మన్ సంధిపూటి సతీష్ కుమార్, పబ్బతి గోపాల్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ వంకదార రవి ప్రసాద్, ఇమ్మిడిశెట్టి సులోచన, ఎలైట్ ఫ్యామిలీ క్లబ్ చైర్మన్ ఇమ్మిడిశెట్టి సతీష్, దరిశా వరహాలు, సురేంద్ర, బొగ్గరపు ప్రసాద్, చింతకుంట కేశవ్, చింతకుంట కిషోర్, కొప్పరపు ఆనంద్, తదితరులు ఉన్నారు.

## క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ప్లేస్ మెంట్ సక్సెస్ మీట్ 2026

### ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

### యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన విద్యార్థులు

### యాజమాన్యం ప్రోత్సాహం, ప్రత్యేక శిక్షణ వల్ల ఉద్యోగాలని వెల్లడి




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూలై 1)**
ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్లేస్ మెంట్ సక్సెస్ మీట్ ఘనంగా నిర్వహించినట్లు క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి తెలియజేశారు. 2025 - 26 విద్యాసంవత్సరంలో 1289 మందికి ఉద్యోగాలు వచ్చినట్లు తెలియజేశారు. 20 లక్షల రూపాయల అత్యధిక ప్యాకేజ్ అని అన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించేందుకు ప్లేస్ మెంట్ సక్సెస్ మీట్ ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నేవీ మాజీ లెఫ్టినెంట్ కల్నల్ అవినాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు అనేక సూచనలు చేశారు. ఉద్యోగం సాధించడం అంటే పెద్ద సవాలు అని, దాన్ని అధిగమించారని అన్నారు. ఆ తర్వాత పోటీ ప్రపంచంలో ఎలా ముందుకు వెళ్లాలి తదితర అంశాల గురించి వివరించారు. అనంతరం మాట్లాడిన విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీగాయత్రి విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి ఆయన విజన్ తో కాలేజీని ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. విద్యార్థులు ఉద్యోగాలు సాధించేందుకు, ఎంట్రప్రెన్యూర్లుగా ఎదిగి ఉద్యోగాలు కల్పించేలా ఎదిగేందుకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేలా కరిక్యులమ్ ని డిజైన్ చేసినట్లు చెప్పారు. ఈ పోటీ ప్రపంచంలో 1289ం ఉద్యోగాలు వచ్చాయంటే దానికి కారణం విద్యార్థులకు అందిస్తున్న ప్రత్యేక శిక్షణ అని అభిప్రాయపడ్డారు. విద్యార్థులంతా ఉన్నతశిఖరాలు అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు. ప్లేస్ మెంట్ సక్సెస్ మీట్‌లో భాగంగా క్విస్ కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ డీన్ జగదీశ్ బాబు ఈ ఏడాది ప్లేస్ మెంట్ రిపోర్ట్ ను చదివి వినిపించారు. అనంతరం విద్యార్థులకు జ్ఞాపికను అందించి, ప్రశంసపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి హనుమంతరావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబు, ఇస్రో మాజీ సైంటిస్ట్ డాక్టర్ బి.వి. సుబ్బారావు, క్విస్ కళాశాల కార్పొరేట్ రిలేషన్స్ హెడ్ తోట శ్రీనివాస్, వివిధ విభాగాల హెచ్‌వోడీలు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. క్విస్ కళాశాలలో ఇచ్చిన ప్రత్యేక ట్రైనింగ్ వల్లే తామంతా ఉద్యోగాలు సాధించగలిగామని అన్నారు. ఈసందర్భంగా వాళ్లంతా యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రస్తుతం మార్కెట్ లో ట్రెండింగ్ లో ఉన్న కోర్సులపై ఎప్పటికప్పుడు ప్రత్యేక శిక్షణ అందించారని దానివల్ల ఉద్యోగాల్లో సైతం ఇబ్బంది లేకుండా ఉందని చెప్పుకొచ్చారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో మీకోసం వినియోగించుకోవాలని ప్రజలకు కలెక్టర్ పిలుపు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1) కందుకూరు సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో ఈ నెల 3వ తేదీన ' మీకోసం ' కార్యక్రమాన్ని నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెలలో ప్రతి శుక్రవారం ఒక నియోజకవర్గంలో 'మీకోసం' కార్యక్రమం నిర్వహించాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేసియున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 3వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు కందుకూరు సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో 'మీకోసం' కార్యక్రమం జరుగుతుంది.

**విక్కిరాలపేటలో పల్లెనిద్ర...**

ఈ నెల 3వ తేదీ శుక్రవారం రాత్రి కందుకూరు మండలంలోని విక్కిరాలపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ ' పల్లెనిద్ర ' కార్యక్రమం ఉంటుంది. గ్రామస్తులతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడి స్థానిక సమస్యలను తెలుసుకుంటారు. రాత్రికి విక్కిరాలపేట గ్రామంలోనే బస చేసి శనివారం ఉదయం గ్రామంలో పర్యటిస్తారు. జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయికి వస్తున్న దృష్ట్యా ఈ కార్యక్రమాల ద్వారా తమ సమస్యలను ప్రజలు పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

# పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న దాదా



(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 1) కంభం పంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశానుసారం 54వ బూత్ పరిధిలోని జుమ్మా మసీద్ చిన్న మసీద్ మార్కెట్, అమ్మవారిశాల పరిసర ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ వార్డు మెంబర్ అత్తర్ షేక్ హుస్సేన్ (దాదా) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంభం మండల తెలుగు యువత కార్యదర్శి తన్నీరు ప్రదీప్, ఖాదర్ భాషా, ఆనంద్, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం ఝాన్సీరాణి, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 1) స్థానిక ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో బుధవారం పొన్నలూరు, చెరుకూరు, ముప్పాళ్ళ పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ వ్యాధులకు సంబంధించి 46 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పలువురు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్పర్సన్ ఉన్నం కొండలరావు, మన్యం రమణయ్య, వడ్డే మాల్యాద్రి, టిడిపి నాయకులు మండవ ప్రసాద్, పల్లపోతు రమేష్ బాబు, మండవ మురళీమోహన్, ఎస్‌డిఎల్‌సిఓడి థామస్, వైద్య అధికారులు రవి కిరణ్, సునీల్‌రెడ్డి, సిహెచ్ఓ భాస్కరరావు, సురేష్, సీఈఓలు జె రాజేశ్వర్‌రెడ్డి, వి మనోజ్, టి రవీంద్ర కుమార్, అసిస్టెంట్ సీఈవో అశోక్, ఏఎంసి డైరెక్టర్ ఎల్ బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బద్వేలు నగరవనం ఘనంగా ప్రారంభం



ప్రజలకు ప్రకృతి ఒడిలో ఆహ్లాదకరమైన విహార కేంద్రం

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జులై 1) ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణ ప్రజలకు ప్రకృతి సోయగాలను చేరువ చేస్తూ అభివృద్ధి చేసిన బద్వేల్ నగరవనం బుధవారం ఘనంగా ప్రారంభించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో చంద్రమోహన్, డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి, వైఎస్సార్ జిల్లా అటవీ అధికారి రాజశేఖర్ బాబు హాజరై నగరవనాన్ని ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు నగరవనాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ నగరవనాన్ని సందర్శించి ప్రకృతిని ఆస్వాదించడంతో పాటు మొక్కలను సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. సందర్శకుల కోసం ఆధునిక క్యాంటీన్, స్వచ్ఛమైన తాగునీటి కోసం ఆర్ఓ వాటర్ సౌకర్యం, ఔషధ మొక్కలతో అభివృద్ధి చేసిన ఋషివనం, జ్యోతిష్య ప్రాధాన్యతతో రూపొందించిన నక్షత్రవనం, చిన్నారుల కోసం ఆకర్షణీయమైన చిల్డ్రన్స్ ప్లే జోన్, విశాలమైన పచ్చిక బయళ్లు (లాన్స్), వివిధ వన్యప్రాణుల ప్రతిరూపాలతో వైల్డ్‌లైఫ్ పార్క్, సందర్శకులు విశ్రాంతి తీసుకునేందుకు అందమైన పగోడాలు, ప్రకృతి మధ్య నడకను ఆస్వాదించే ట్రెక్కింగ్ ట్రాక్, వివిధ రకాల మొక్కలతో కూడిన నర్సరీ, ప్రకృతి వైవిధ్యాన్ని ప్రతిబింబించే అనేక రకాల వనాలు ప్రత్యేకంగా నిలవనున్నాయి. నగరవనం కుటుంబ సమేతంగా సందర్శించడానికి, విద్యార్థులకు ప్రకృతి గురించి అవగాహన పెంపొందించడానికి, పర్యావరణ పరిరక్షణపై చైతన్యం కల్పించడానికి ఒక ఉత్తమ కేంద్రంగా నిలుస్తుందని అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, ప్రకృతి ప్రేమికులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. జిల్లా అటవీ అధికారి రాజశేఖర్ బాబు సూచనలు, మార్గదర్శకత్వంలో బద్వేల్ నగరవనం అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయబడింది. ప్రజలందరూ ఈ వనాన్ని సందర్శించి పరిశుభ్రతను పాటిస్తూ, మొక్కలను సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అటవీ శాఖ విజ్ఞప్తి చేసింది. ఈ నగరవనం రూపుదిద్దుకోవడంలో మాజీ జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్ దూరదృష్టి, ప్రణాళికాబద్ధమైన మార్గదర్శకత్వం, నిరంతర పర్యవేక్షణ, కృషి, అంకితభావం, క్షేత్రస్థాయి కృషి విశేషంగా నిలిచాయని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. వీరి కృషి ఫలితంగానే బద్వేల్ నగరవనం నేడు ప్రజలకు అందుబాటులోకి వచ్చి బద్వేల్ పట్టణానికి ఒక ప్రత్యేక పర్యాటక, పర్యావరణ ఆకర్షణగా నిలిచిందని పేర్కొన్నారు. జిల్లా అటవీ అధికారి రాజశేఖర్ బాబు నాయకత్వంలో నగరవనం మరింత అభివృద్ధి చెందుతూ ప్రజలకు అత్యుత్తమ సౌకర్యాలు అందించేలా చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నయీమ్






# ఈఏపీసెట్ 2026లో అగ్రశ్రేణి ర్యాంకులతో శ్రీ హర్షిణి విద్యార్థుల ఘన విజయం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1) ఈఏపీసెట్ 2026 ఫలితాలలో శ్రీ హర్షిణి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో విశిష్ట ర్యాంకులు సాధించి కళాశాలకు మరోసారి గర్వకారణంగా నిలిచారు. కళాశాలకు చెందిన విద్యార్థి ఎ. యువరాజ్ ఆంధ్ర విశ్వవిద్యాలయ పరిధిలో 73వ ర్యాంకు, విద్యార్థి కె రిత్విక్ 126వ ర్యాంకు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ విశిష్ట విజయంతో శ్రీ హర్షిణి విద్యాసంస్థలు నాణ్యమైన విద్య, క్రమశిక్షణతో కూడిన శిక్షణ అందించడంలో తమ ప్రత్యేకతను మరోసారి నిరూపించుకున్నాయి. ఈ సందర్భంగా శ్రీ హర్షిణి విద్యాసంస్థల అధ్యక్షులు శ్రీ గౌరంట్ల రవికుమార్ విద్యార్థులను అభినందిస్తూ మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ఈ అద్భుత విజయం వారి అంకితభావం, నిరంతర కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, అధ్యాపకుల నిబద్ధతకు ప్రతీక. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి ఉన్నత లక్ష్యాల వైపు నడిపించడం మా విద్యాసంస్థల ధ్యేయమన్నారు. నాణ్యమైన బోధన, ప్రణాళికాబద్ధమైన శిక్షణ, విలువలతో కూడిన విద్య ద్వారా మరెందరో విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేస్తూనే ఉంటామని పేర్కొన్నారు. అనంతరం విద్యాసంస్థల కార్యదర్శి, ప్రతినిధి గౌరంట్ల కవిత మాట్లాడుతూ ఈఏపీసెట్ 2026లో మా విద్యార్థులు సాధించిన విశిష్ట ర్యాంకులు శ్రీ హర్షిణి విద్యాసంస్థల విద్యా ప్రమాణాలకు నిదర్శనం. విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి, నిరంతర మూల్యాంకనం, ప్రత్యేక మార్గదర్శకత్వం, లక్ష్యసాధనకు అనుగుణమైన శిక్షణ అందించడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయి. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులకు, వారికి అండగా నిలిచిన తల్లిదండ్రులకు, అంకితభావంతో కృషి చేసిన అధ్యాపక బృందానికి హృదయపూర్వక అభినందనలు. రానున్న సంవత్సరాల్లో మరిన్ని అత్యున్నత ర్యాంకులతో శ్రీ హర్షిణి విద్యాసంస్థలు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్ గౌరంట్ల హర్షిత్, డీన్ డాక్టర్ దాడి ఆంజనేయులు, బి వెంకట రామయ్య, ప్రిన్సిపాల్స్ ఎం ఏడుకొండలు, డి రమేష్, అకాడమిక్ డీన్ కె నారాయణ, తదితరులు విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపకులను అభినందించి, వారి భవిష్యత్తు మరింత ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షించారు.

# 23వ డివిజన్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన ఆర్ల వెంకటరత్నం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 1) ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు మేరకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల కార్యక్రమంలో 23 డివిజన్ పరిధిలోని107.వ బూత్‌లో పెన్షన్ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్ దారులకు డివిజన్ నాయకురాలు ఆర్ల వెంకటరత్నం ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు అందచేయడం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల పేదలు వృద్దులు వికలాంగులు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న నిరుపేదలకు ప్రతినెల ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పెన్షన్ వల్ల వారి కుటుంబాలకు కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్లో నాయకులు సచివాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ఘనంగా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణరెడ్డి జన్మదిన వేడుకలు

## అనాథ వృద్ధులకు అన్నదానం, రోగులకు పండ్ల వితరణ
## భారీగా తరలివచ్చి పూలమాలలు, బొకేలతో శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, అభిమానులు



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జులై 1) కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం బద్వేల్ పట్టణంలో పండగ వాతావరణం నెలకొంది. నియోజకవర్గ స్థాయిలోని పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులు మరియు అభిమానులు ఉదయం నుంచే ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. భారీ పూలమాలలు, బొకేలతో సూర్యనారాయణ రెడ్డిని ఘనంగా సత్కరించి, కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**ప్రత్యేక పూజలు – వేద ఆశీర్వచనాలు**

ుజన్మదినం సందర్భంగా ఉదయం స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సూర్యనారాయణ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. సూర్యనారాయణ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని రోగులకు సీమంక్ హాస్పిటల్ డైరెక్టర్ జహంగీర్ భాష ఆధ్వర్యంలో పలువురికి భోజనాలు పండ్లను పంపిణీ చేశారు. అనాథ వృద్ధులకు, పేదలకు ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. సూర్యనారాయణరెడ్డి డీసీసీ బ్యాంక్ చైర్మన్‌గానే కాకుండా, భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన రాజకీయ పదవులు చేపట్టి, ప్రజాసేవలో ముందుండాలని పలువురు ఆకాంక్షించారు. ఆయన నాయకత్వంలో బద్వేల్ నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించేలా ప్రజల దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో ఆరవ శ్రీనివాసులు రెడ్డి, పల్లె రమేష్‌రెడ్డి, జి.వి. సుబ్బారెడ్డి, కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం రూరల్ అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ సెక్రటరీ సివి నాగేశ్వరరావు గౌరవ అధ్యక్షులు పి.వి.ఎన్. ప్రసాద్, కె.వి. సుబ్బారావు, డాక్టర్ కొంకుల రాంబాబు, రామకృష్ణ, తులసి, వెంకట శివనారాయణ, సుధాకర్, వడ్లపూడి నాగభూషణం, కొత్తపు





మునిరెడ్డి, లకిడి విజయభాస్కర్, మాచుపల్లి కృష్ణారెడ్డి, ప్రభుత్వ హాస్పిటల్ డైరెక్టర్ జహంగీర్ బాషా, పరిటాల వెంకటసుబ్బయ్య,ఎస్.ఎం. బాషా, సిమెంట్ షరీఫ్, ఉత్పత్తి గంగాదర్‌రెడ్డి, అన్నా క్యాంటీన్ చైర్మన్ నాగిరెడ్డి శివమ్మ, రాధాకృష్ణారెడ్డి హుస్సేన్, గుర్రంపాటి కృష్ణారెడ్డి, వెంకటసుబ్బయ్య, భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ ) నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలు పాల్గొని చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏపీ ఈఏపీసెట్ ఫలితాల్లో శ్రీ విద్య విజయభేరి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 1)

మార్కాపురం ఏపీ ఈఏపీసెట్ 2026 ఫలితాల్లో మార్కాపురం పట్టణంలోని శ్రీ విద్య కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రతిభ చాటారు. కోచింగ్ సెంటర్ విద్యార్థి కె తేజ చరణ్ 110.73 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 339వ ర్యాంకు కైవసం చేసుకున్నారు. అలాగే సంస్థకు చెందిన మరో ఎనిమిది మంది విద్యార్థులు పది వేల లోపు ర్యాంకులు సాధించి సంస్థకు మంచి పేరు తీసుకొచ్చారు.ఈ విజయానికి కృషి చేసిన అధ్యాపకులు రామకృష్ణ (ఫిజిక్స్), రమణయ్య (కెమిస్ట్రీ), నరేష్ గుప్తా, సురేష్, అంజిరెడ్డి (గణితం)లను సంస్థ డైరెక్టర్ సీహెచ్ శ్రీధర్ అభినందించారు. విద్యార్థుల విజయంలో వారి అంకితభావంతో కూడిన బోధన కీలక పాత్ర పోషించిందని పేర్కొంటూ అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన కె తేజ చరణ్‌తో పాటు ర్యాంకులు సాధించిన విద్యార్థులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## మంత్రి స్వామితో ఎమ్మెల్యే కందుల భేటి





(షణ్ముఖ వెలుగు, కొండపి, జులై 1)

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామితో మార్కాపురం టీడీపీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి బుధవారం టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలోని పలు ప్రజా సమస్యలు ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థాన మేనేజర్‌గా పిపిఎన్ ప్రసాద్



(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, జులై 1)

ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం మేనేజర్ గా పిపిఎన్ ప్రసాద్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. సుదీర్ఘకాలం మేనేజర్‌గా పనిచేసిన ఈశ్వరచారి ఉద్యోగ విరమణ చేయడంతో ఆస్థానంలో నూతన మేనేజర్ గా ఆయన బాధ్యతలు చేపట్టారు. బ్రహ్మంగారి మఠం పీఠాధిపతి శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వామి వారి ఆశీస్సులతో వారి ఆదేశాల మేరకు బ్రహ్మంగారి మఠం విశిష్టతను, ఆలయ అభివృద్ధిని, కీర్తి ప్రతిష్టలను, భక్తుల సౌకర్యాలను పెంపొందించేలా కృషి చేస్తానని నూతన మేనేజర్ పిపిఎన్ ప్రసాద్ పేర్కొన్నారు. వీరబ్రహ్మేంద్రస్వామి వారి కరుణాకటాక్షాలతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం పీఠాధిపతి వీరధర్మ వెంకటాద్రి స్వామి వారి ఆశీస్సులు పొందారు. నూతన బాధ్యతలు చేపట్టిన పిపిఎన్ ప్రసాద్‌ను బ్రహ్మంగారి మఠం ఆలయ సిబ్బంది, ఉద్యోగులు, స్థానికులు శుభాకాంక్షలు తెలిపారు.

# సీఎం జిల్లా పర్యటనకు భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

### జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ సైట్ వద్ద భద్రతా ఏర్పాట్ల పరిశీలన







(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, జులై 1)

ఈ నెల 3న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా అన్ని రకాలుగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, డిఐజి కోయా ప్రవీణ్, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జేసీ డాక్టర్ నిధీమీనా, సబ్ కలెక్టర్ భావనలతో కలిసి జమ్మలమడుగు నియోజకవర్గంలోని సున్నపురాళ్లపల్లె వద్ద జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణ ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను, ఏర్పాట్లను పరిశీలించారు. కర్మాగార సైట్‌లో ముఖ్యమంత్రి రాక కోసం ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌ను, శంకుస్థాపన శిలాఫలకాలు, అనంతరం అక్కడి సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభావేదిక, ముఖ్యమంత్రి, మంత్రుల తాత్కాలిక రెస్టింగ్ రూమ్స్, కంపెనీ ఎక్స్ పీరియన్స్ జోన్, గ్రీన్ రూమ్ మొదలైన ముఖ్యమంత్రి పాల్గొనే అన్ని ప్రాంతాల్లో ఏర్పాట్లను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ముఖ్యమంత్రి సందర్శించనున్న కన్యతీర్థం ఆలయ ప్రాంగణాన్ని, సభాస్థలి ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లు, ప్రోటోకాల్ నిబంధనల మేరకు పాటించాల్సిన నియమాలపై జిల్లా కలెక్టర్, ఎస్పీలు అధికారులకు సూచనలు, సలహాలు జారీచేశారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాల్లో పాల్గొనే అధికారులంతా బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పారిశుధ్య పనులు పక్కాగా వుండాలని, అలాగే త్రాగు నీటి కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సభ వద్ద వీఐపీ గ్యాలరీలు, పాస్‌లు, విద్యుత్, ట్రాన్స్ పోర్టు వాహనాలతో పాటు ఫైర్ ఎమర్జెన్సీ సర్వీసులు, మెడికల్ క్యాంపులు, అంబులెన్స్‌లు, అత్యవసర ముందుకు, వైద్య సిబ్బందిని సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. ప్లాంట్ సైట్ పరిసరాలతో పాటు కడప ఎయిర్ పోర్టు నుండి ముఖ్యమంత్రి ప్రయాణించే రోడ్డు మార్గం వెంట పారిశుద్ధ్యం, ప్రోటోకాల్ మేరకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ పోలీసు అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం జెఎస్ డబ్ల్యూ స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రతి అధికారి బాధ్యతగా తీసుకొని ముఖ్యమంత్రి పాల్గొనే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు విభూకృష్ణ, మనోజ్ రామ్నాథ్ హెగ్డే, జమ్మలమడుగు, బద్వేలు, కడప, పులివెందుల ఆర్డిఓలు శిరీష, చంద్రమోహన్, మురళి, చిన్నయ్య సీఎం సెక్యూరిటీ అధికారులు, విద్యుత్, ఆర్అండ్‌బి, పీఆర్ శాఖల ఇంజనీర్లు, రెవెన్యూ, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లు అజాగ్రత్త వద్దు అధికారులు ఓటర్లకు రశీదులు ఇవ్వాలి

### ఎస్ఐఆర్ కార్యక్రమ పరిశీలన సందర్భంగా

### మీడియాతో మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 1)

ఓటర్లు ఎస్ఐఆర్ పత్రాల విషయంలో అజాగ్రత్తగా ఉండవద్దని అధికారులు, బిఎల్ఓలు సర్ గురించి అన్ని వివరాలు పూర్తిగా తెలియజేస్తున్నారని ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఫారాలను జాగ్రత్తగా పూర్తి చేయాలని, అందుకు తమ పార్టీ తరుపున బిఎల్ఏలు పూర్తిగా సహకరిస్తారని మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైసీపీ ఇన్‌ఛార్జి అన్నా వెంకట రాంబాబు అన్నారు. బుధవారం పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన సర్ కార్యక్రమం పై వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క ఓటరు కూడా తమ ఓటు హక్కు కోల్పోకుండా జాగ్రత్తలు సూచించామన్నారు. ప్రతి 20 సంవత్సరాలకు ఒక సారి సర్ కార్యక్రమం కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓటర్లు ప్రధానంగా రెండు అంశాలను గుర్తుంచుకోవాలన్నారు. అశ్రద్ధ వహించకూడదని, అతి భయం అవసరం లేదన్నారు. బిఎల్ఓలకు పూర్తి వివరాలు అందిస్తే ఓటు కోల్పోకుండా చూస్తారన్నారు. మన వివరాలు కూడా వారికి అందించాల్సిన బాధ్యత కూడా మనందరిపైన ఉందన్నారు. అధికారులు, వివిధ పార్టీల నేతలు ఎవరి ఓట్లు పోకుండా ఉండేందుకు చూస్తున్నారన్నారు. మీ ఓట్లను సంరక్షించేందుకు ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. వైసీపీ పార్టీ తరుపున ఎళ్ళ వేళలా తమ బిఎల్ఏలు అందుబాటులో ఉంటారని, వారి సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఇప్పుడు కనుక ఓటు హక్కు కోల్పోతే మరలా ఓటు పొందాలంటే కనీసం రెండేళ్ళు అయినా పడుతుందన్నారు. ఓటు హక్కు కోల్పోతే ప్రభుత్వాలు ఇచ్చే అరకొర సంక్షేమ పథకాలు కూడా దూరం అవుతాయన్నారు. ప్రతి ఒక్క ఓటరు కూడా బాధ్యతాయుతంగా ఉండి అన్ని వివరాలు అధికారులకు అందించాలన్నారు. అధికారులు చాలా ప్రాంతాల్లో రశీదులు ఇవ్వడం లేదని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఫారాలు పూర్తి చేసిన పిదప ఒక ఫారం మీరు ఉంచుకుని మరొక ఫారం ఓటరుకు అందించాలన్నారు. అందుకు సంబంధించిన పూర్తి వివరాలను ఉన్నతాధికారులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి షంషీర్ అలీ బేగ్, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, కల్లం వెంకట సుబ్బారెడ్డి, తాతా సత్యం, మాజీ ఎంపిటిసి గౌసియా బేగం, నాయబ్ రసూల్, ఫిరోజ్, మస్తాన్‌వలి, మందగిరి రమేష్, మాజీ వార్డు మెంబర్ భాష, బిఎల్ఏలు, తదితరులు పాల్గొన్నారు.



## రేషన్‌షాపుల ఆకస్మిక తనిఖీ





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 1)

జిల్లా పౌర సరఫరాల అధికారి డి అంకయ్య బుధవారం ఆకస్మికంగా మండలంలో రేషన్ షాపులు, గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాన్ని తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని రేషన్ షాపు నెంబర్ 0812032, కంబాలపాడులోని షాపు నెంబర్ 0812010 ను తనిఖీ నిర్వహించారు. కార్డుదారులకు రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలని, 65 సంవత్సరాలు దాటిన వారికి ఇంటింటికి వెళ్ళి రేషన్ ఖచ్చితంగా అందజేయాలని సూచించారు. ఐవిఆర్ఎస్ కాల్స్‌లో అడిగే ప్రశ్నల పై కార్డుదారులకు అవగాహన కల్పించాలని సూచనలు ఇచ్చారు. అనంతరం స్థానికంగా ఉన్న కరుణ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. పెండింగ్ ఈకేవైసీలను త్వరితతగతిన పూర్తి చేయాలని తెలిపారు. గ్యాస్ డెలివరీ పెండింగ్ లేకుండా చూడాలని, పబ్లిక్ పాజిటివ్ పర్ఫెక్షన్ పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫార్మసీలో పీహెచ్‌డీ పట్టా సాధించిన పలతోటి నాగార్జున



(షణ్ముఖ వెలుగు, యద్దనపూడి, జులై 1)

యద్దనపూడి కి చెందిన పలతోటి నాగార్జున ఫార్మసీ విభాగంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ) పట్టా సాధించి ప్రతిభ చాటారు. మైసూరులోని జేఎస్ఎస్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ విశ్వవిద్యాలయం మంగళవారం ఆయన పీహెచ్‌డీ ఫలితాలను అధికారికంగా ప్రకటించింది. నాగార్జునకు జూన్ 22న నిర్వహించిన పబ్లిక్ వైవా-వోస్ పరీక్ష విజయవంతంగా పూర్తికాగా, బోర్డ్ ఆఫ్ ఎగ్జామినర్స్ పీహెచ్‌డీ పట్టా ప్రదానం చేయాలని సిఫారసు చేసింది. దీనిని విశ్వవిద్యాలయం ఆమోదించడంతో ఆయన అధికారికంగా డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ) పట్టాకు అర్హత సాధించారు. యద్దనపూడి గ్రామానికి చెందిన పలతోటి రామారావు, రేణుకమ్మ దంపతుల కుమారుడైన నాగార్జున, ఫార్మసీ విభాగంలో డా. ఎం.డి. అఫ్జల్ అజాం మార్గదర్శకత్వంలో పరిశోధన పూర్తి చేశారు. స్ట్రెప్టోకోకస్ న్యుమోనియే బ్యాక్టీరియాను లక్ష్యంగా చేసుకుని కొత్త యాంటీబ్యాక్టీరియల్ ఔషధాల రూపకల్పన, సంశ్లేషణ, ప్రయోగశాల మూల్యాంకనంపై ఆయన పరిశోధన సాగింది. నాగార్జున పీహెచ్‌డీ పట్టా సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, అధ్యాపకులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.





## భూకబ్జాదారుల చేతుల నుంచి ఏబీమ్ కాంపౌండ్ ఆస్తులకు విముక్తి లభించింది

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 1)

ఎన్నో రోజులుగా భూ కబ్జాదారుల కోరల్లో చిక్కి విలవిలలాడుతున్న ఏబీమ్ కాంపౌండ్ ఆస్తులకు బుధవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి విముక్తి కల్పించారు. మొదటగా ఏబీమ్ కాంపౌండ్ గేటు వద్ద రిబ్బన్ కట్ చేసిన అనంతరం లోపల ఉన్న ఏబీమ్ హై స్కూల్‌ను ప్రారంభించారు. తరువాత స్కూల్ బిల్డింగ్ భవనానికి రంగులు వేశారు. అనంతరం ఏబీమ్ హై స్కూల్ ప్రాంగణంలో మొక్క నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1874లో ఈ హై స్కూల్ స్థాపించారని, 147 సంవత్సరాలు చరిత్ర కల్గిన ఈ స్కూల్ 2023 వరకు నడిచిందన్నారు. కొన్ని లక్షలమంది విద్యార్థులు ఈ స్కూల్లోనే చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకున్నారన్నారు. అనంతరం భూభాకాసురుల చేతుల్లో ఈ స్కూల్ పడి ఈ విద్య దేవాలయం ఆగిపోయిందన్నారు. ఏమైనా సరే పట్టుదలతో ఈ స్కూలు ప్రారంభించాలని అనుకున్నామని, అందరి సహకారంతో తిరిగి ఈ స్కూలు ప్రారంభిస్తున్నామని, తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ స్కూలుకు దయచేసి ఎవరు ఆటంకాలు కలిగించవద్దని, ఒకవేళ అలా చేస్తే దళితుల, క్రిస్టియన్ సోదర సోదరీమణుల అగ్రహానికి గురవ్వక తప్పదని అన్నారు. దళిత సోదరులు అడిగిన వెంటనే 6 ఎకరాలు స్మశాన వాటికకు మంజూరు చేయించానని, త్వరలోనే కమిటీ హాల్ కు కూడా స్థలం కేటాయించి నిర్మాణం చేపడతానని అన్నారు. ఇక ఈ ఏబీమ్ హై స్కూల్ పునః ప్రారంభానికి తన వంతుగా ఐదు లక్షలు ఇస్తానని దాతలందరూ సహకరించి ఈ పుణ్యకార్యంలో పాలుపంచుకోవాలని అన్నారు. త్వరలోనే ఈ ప్రాంగణంలో ఎస్సీ సోదరులకు హాస్టల్ నిర్మాణం చేపడతామని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మార్కాపురం ప్రత్యేక జిల్లా సాధించామని, త్వరలోనే వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని, ప్రాజెక్టు పూర్తితో ఈ ప్రాంతానికి పరిశ్రమలు తరలివస్తాయని తద్వారా వేలాదిమందికి ఉపాధి దొరుకుతుందని అన్నారు. ఇప్పటికే రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ ను మన నియోజకవర్గానికి తీసుకువచ్చామని పనులు శరవేగంతో సాగుతున్నాయని త్వరలో దాన్ని కూడా ప్రారంభించి కొన్ని వేల మంది ఉద్యోగాలు కూడా వస్తాయని అన్నారు. మన ప్రాంతాన్ని త్వరలోనే హార్టికల్చర్ హబ్ గా మార్చి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టి అన్ని రకాలుగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, దైవ సేవకులు, క్రిస్టియన్ సోదర సోదరీమణులు, దళిత సోదర సోదరీమణులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.